
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కర్నూలు

16
సోమవారం 1 జనవరి 2018

ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31.0 । కనిష్ఠం 17.0

ఆనందం అంబరమైతే..



నగరంలో ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు

గతమొక జ్ఞాపకాల ప్రవాహం
వర్తమానం..
ఆశలు చిగురించే వసంతం
గడియారంలోని ముల్లులా..
కాలచక్రంతోపాటు పరిగెత్తే మనిషికి
మారుతున్న సంవత్సరమే
క్షణకాలం సేదదీర్చే తీయని జ్ఞాపకం

వివరాలు 2 లో

ఎస్సీలపై వెలి

- అంత్యక్రియలకు గుంత తవ్వలేదని..
- గ్రామం ఓ వైపు.. కాలనీ మరో వైపు
- తాగునీటి సరఫరా, మాటలు బంద్
- వారిని పలకరిస్తే రూ.5 వేలు జరిమానా
- రుద్రవరం మండలం నక్కలదిన్నెలో వివాదం

వివరాలు 2వ పేజీలో

యజ్ఞంలా భావించండి

- అధికారులకు ఇన్‌చార్జి మంత్రి కాల్వ సూచన
- ఐదో విడత జన్మభూమి - మా ఊరుపై సమీక్ష 6

ఆనందం అంబరమైతే..

- ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త సంవత్సర వేడుకలు
- కేక్‌లు, బొకేలు, పండ్లు, పూల దండలతో శుభాకాంక్షలు
- నగరంలో అర్ధరాత్రి యువకుల హంగామా

కర్నూలు (కల్చరల్)/న్యూసిటీ, డిసెంబర్ 31 : 2017 కొంత మోదం, కొంత ఖేదం మిగిల్చి వెళ్లిపోయింది. కొన్ని విజయాలను, మరి కొన్ని వైఫల్యాలను అందించి కాలగతిలో కలిసిపోయింది. కోటి ఆశలు ఉసులతో కొంగొత్త సంవత్సరం 2018 వచ్చేసింది. జిల్లావాసులు ఆదివారం ఆర్ధరాత్రి కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంతోపాటు నంద్యాల, ఆదోని డివిజన్ కేంద్రాలు, మిగతా పట్టణాల్లోని ప్రజలు ఆనందోత్సాహాల మధ్య కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా జిల్లాలో యువత సందడి బాగా కనిపించింది. అయితే పోలీసు అధికారులు యువత సందడికి కళ్లాలు వేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు.

● అంబరాన్ని అంటిన సంబరాలు...

జిల్లాలో నూతన సంవత్సర ఆరంభ వేడుకలు అంబరాన్ని అంటాయి. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆదివారం రాత్రి పది గంటల నుంచే రోడ్ల మీద సందడి కనిపించింది. బేకరీల్లో విభిన్న రకాల కేక్‌లు కొనుగోలు చేశారు. కర్నూలు నగరంతోపాటు, నంద్యాల, ఆదోని, ఎమ్మిగనూరు, డోన్, ఆత్మకూరు, నందికొట్కూరు, బనగానపల్లి, బేతంచర్ల తదితర పట్టణాల్లో బేకరీల నిర్వాహకులు కేక్‌లపై కూల్‌డ్రింక్‌లు, ఐస్‌క్రీమ్‌లు, వన్ ప్లస్ వన్ వంటి ఆఫర్లు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకట్టుకున్నారు. జిల్లాలోని మిఠాయిల షాపుల్లోనూ సందడి బాగా కానవచ్చింది. సోమవారం జనవరి ఒకటిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు చెప్పేందుకు ఉద్యోగులు, వివిధ పార్టీల కార్యకర్తలు బొకేలను విరివిగా కొనుగోళ్లు చేశారు. అలాగే యాపిల్స్ కూడా అమ్ముడుపోయాయి.

● సాంస్కృతిక కార్యక్రమాల సందడే సందడి.. ..

కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కర్నూల్లోని రఘునాథ్ థియేటర్ సమీపంలోని కాస్మోపాలిటన్ కల్చరల్ సెంటర్‌లో సాంస్కృతిక వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సెంటర్ అధినేత, చిత్ర నిర్మాత బీవీ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనల్లో మిమిక్రీ కళాకారుడు ఉస్మాన్‌బాషా, లాఫింగ్ క్లబ్ కార్యదర్శి సలీంబాషా, మహ్మద్ మియా గజల్స్, యువ బృందం పాశ్చాత్య నృత్య ప్రదర్శనలు, బాబు మ్యాజిక్ షో కార్యక్రమాలు వినోదాత్మకంగా సాగాయి. కార్యక్రమం నిర్వాహకులు బీవీరెడ్డి, జీఆర్‌కే రెడ్డి, రఘునాథరెడ్డి, పత్తి ఓబులయ్య కొత్త సంవత్సర కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కృష్ణనగర్‌లోని కల్లూరు పించనర్ల అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పత్తి ఓబులయ్య కొత్త సంవత్సర ఆరంభవేడుకల కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు జి.రంగారెడ్డి, కోశాధికారి ఆంజనేయులు పాల్గొన్నారు. అనంతరం హబీబ్ బృందం ఆర్కెస్ట్రా అలనాటి మధుర గీతాలు ఆలపించింది. గాయకులు హబీబ్, సాగర్, శివగామిని పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. నగరంలోని వివిధ కళాశాలల హాస్టళ్లలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో కొత్త సంవత్సరాన్ని స్వాగతించారు. అలాగే నగరంలోని గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో, అపార్ట్‌మెంట్లలో స్టేజీలు నిర్మించి, మైక్‌లు ఏర్పాటు చేసుకొని ఆదివారం రాత్రి ఎనిమిది నుంచి అర్ధరాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించుకున్నారు.



సంబరాలు చేసుకుంటున్న యవతులు

● హ్యాపీ న్యూ ఇయర్...వెల్‌కమ్ న్యూ ఇయర్...!

జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర ఆరంభ వేడుకల సందడి బాగా కానవచ్చింది. అర్ధరాత్రి వరకు యువత ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ సందడి చేశారు. నగరంలోని ప్రధాన రహదారులు, హైవేలతోపాటు రాజ్‌విహార్, సీక్యాంపు, కొత్త బస్టాండు, పెద్దాసుపత్రి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో సంబరాలు మిన్నంటాయి. మోటార్ బైక్‌లపై తిరుగుతూ యువత పరస్పర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అర్ధరాత్రి 12 గంటలకు నగరంలోని ఒక్కసారిగా 'హ్యాపీ న్యూఇయర్... వెల్‌కమ్ న్యూఇయర్' అంటూ **వేలాది గొంతుకలు హోరెత్తించాయి.**

నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచే జిల్లాలోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొత్త సంవత్సరం సుఖ సంతోషాలు అందించాలని, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలిని మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు. కర్నూలు నగరంలో కోల్స్ సెంటీనియల్ తెలుగు బాప్తిస్టు చర్చి, సీఎస్‌ఐ చర్చి, రాక్ వుడ్ చర్చి, స్టాంటన్ చర్చి, బిషప్ చర్చి, ఆర్సీఎం చర్చి, పెద్ద థెరీసమ్మ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

● మందేసి...చిందులు వేశారు...

2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ మందుబాబులు మందేసి చిందులు వేశారు. నగరంలోని బార్లు, వైన్‌షాపులకు ఆర్ధరాత్రి 12 గంటల వరకు తెరచి ఉండేలా రాష్ట్ర అబ్కారీశాఖ ఆదేశాలు ఇవ్వడంతో మందుబాబులకు ఉత్సాహం పెరిగింది. ఒకవైపు పోలీసు వారి డ్రంక్ అండ్ డ్రైవ్ ఆంక్షలు ఉన్నా, మందుబాబుల సందడి ఏ మాత్రం తగ్గలేదు. యువత మందువేసి, ఆనందోత్సాహాల మధ్య రోడ్లపైకి చేరుకొని నృత్యాలు చేస్తూ కానవచ్చారు. రాజ్‌విహార్, ఐదు రోడ్ల కూడలి, రైల్వే స్టేషన్ రోడ్డు, అశోక్‌నగర్, వెంకటరమణ కాలనీ, ప్రకాశ్ నగర్, ఎన్‌ఆర్ పేట, కొత్తపేట, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, సి.క్యాంపు, బి.క్యాంపు తదితర ప్రాంతాల్లో యువత బైక్‌ల సందడి కానవచ్చింది.

కలెక్టర్ బంగ్లాలో వేడుకలు

కర్నూలు (కల్చరల్): 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కలెక్టర్, జిల్లా అధికారులు నూతన సంవత్సర ఆరంభ వేడుకలు ఆదివారం రాత్రి నిర్వహించారు. కలెక్టర్ బంగ్లాలో కలెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారులు కలెక్టర్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి, రాయలసీమ రేంజ్ డీఐజీ మహ్మద్ ఇక్బాల్, ఎస్పీ గోపీనాథ్ జెట్టీ, జేసీ ప్రసన్న వెంకటేశ్, జేసీ 2 రామస్వామి, సీపీఓ ఆనంద్‌నాయక్, జడ్పీ సీఈఓ ఈశ్వర్, డీఈఓ తాహెరా సుల్తానా, డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, డీపీఓ పార్వతి, నగరపాలక కమిషనర్ హరినాథరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ బంగ్లాలో వేడుకలు

ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి. ఇదే నా లక్ష్యం



గృహిణిగా, ప్రైవేటు సంస్థలో ఉద్యోగిగా రెండు బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. ఉదయం వంటపని చేసుకొని నా కొడుకు, కూతురును స్కూల్‌లో వదిలిపెట్టి నేనొక ప్రైవేటు వ్యాపార సంస్థలో పని చేయటానికి వెళ్తున్నాను. 8 గంటల డ్యూటీ. వ్యాపారంలో నేను పూర్తిస్థాయిలో సేవలందిస్తున్నాను. వినియోగదారుల మనస్తత్వాలు కనుగొని వారికి నచ్చిన దుస్తులు అందజేస్తున్నాను. దాంతో మా సంస్థ నుంచి నాకు ప్రోత్సాహం లభిస్తోంది. వ్యాపారంలో మెలకువలు సాధించి ప్రమోషన్‌లు పొంది పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఉంది. సంస్థకు మంచి పేరు తెచ్చినప్పుడే అది సాధ్యమవుతుంది. ఆ మేరకు నేను నూతన సంవత్సరంలో పది మందికి ఉపాధి కల్పించేస్థాయికి ఎదిగి, విజయాలను సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాను.

- కుమ్మరి సుకన్య, నంద్యాల

మరో వస్త్ర దుకాణం ప్రారంభిస్తా



2017లో వస్త్ర వ్యాపార రంగంలో అడుగు పెట్టి బట్టల దుకాణాన్ని తెరిచా. అందులోనూ సక్సెస్ అయ్యా. అంతటితో ఆగిపోవాలని లేదు.. 2018లో మరో వస్త్ర దుకాణం ప్రారంభించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా. ఆ దిశగా అవిరామంగా కృషి చేస్తా. ఇప్పటికే రెండు మూడు దుకాణాలు చూశా. అద్దె ఒప్పందం కుదరగానే నూతన సంవత్సరంలో రెండో వస్త్ర దుకాణాన్ని ప్రారంభిస్తా. నాతో పాటు మరో పదుగురికి ఉపాధి చూపించాలన్నది తపన. మాది చేనేత కుటుంబం. అప్పట్లో చేనేత మగ్గంపై రెక్కలు ముక్కలు చేసుకున్నా పూట గడిచేది కాదు . ఆర్థిక ఇబ్బందులు వెంటాడాయి. ఆ సమయంలో కొత్త నిర్ణయాలు తీసుకొని ముందడుగు వేశాను. చిన్న చెప్పుల దుకాణం ప్రారంభించా. చేనేతవై చెప్పుల షాపు పెట్టడం ఏమిటంటూ మిత్రులు హేళన చేసినా పట్టించుకోలేదు. ఆ రంగంలో ముందుకు సాగా. ఒకటితో మొదలు పెట్టి నాలుగు దుకాణాలు ప్రారంభించా. ఈ కొత్త సంవత్సరం కూడా సాహసంతో ముందుకు వెళతా.

- వీరేష్, వ్యాపారి ఎమ్మిగనూరు

సేవా కార్యక్రమాలకు పెద్దపీట



కొత్త ఏడాదిలో అటు వ్యాపారాన్ని, ఇటు సేవా రంగాన్ని రెండింటిని సమన్వయపరుచుకొని ముందుకు పోవాలని నిర్ణయించుకున్నాను. నలుగురికి సేవ చేయగలిగే స్థాయికి ఎదగడమే లక్ష్యం. ఈ మేరకే వచ్చే సంవత్సరం కూడా నేను చేసే వ్యాపారాన్ని మరింత విస్తృతపరచుకోడానికి కృషి చేయాలనుకుంటున్నా. కృషి, పట్టుదల, దీక్షతో సాధించగలనని ఆత్మవిశ్వాసం ఉంది. ఎవరికి వారు తాము ఎదుగుతూ చుట్టు పక్కలవారికి సేవలు అందిస్తూ ఉంటే మనతో పాటు సమాజమంతా ముందుకు సాగుతుంది. అభివృద్ధి రేటు పెరుగుతుంది. అందుకనే ప్రతి ఏడాది నూతన లక్ష్యాలను రూపొందించుకొని గతంలో చేసిన పొరపాట్లు చక్క దిద్దుకుంటూ భవిష్యత్తుకు పూలబాట వేసుకోవాలి. నేను అదే పని చేస్తున్నాను. నా చుట్టూ స్నేహితులు కూడా అదే చేస్తున్నారు. అందరం కలిసి సేవల వైపు మా సామర్థ్యాన్ని పెంచుకోవడమే నూతన సంవత్సరం ఆశయం.

-కశెట్టి చంద్రశేఖర్, వ్యాపారవేత్త, నంద్యాల

ఎస్సీలపై వెలి

- అంత్యక్రియలకు గుంత తవ్వలేదని..
- గ్రామం ఓ వైపు.. కాలనీ మరో వైపు
- తాగునీటి సరఫరా, మాటలు బంద్
- వారిని పలకరిస్తే రూ.5 వేలు జరిమానా

రుద్రవరం, డిసెంబరు 31: శవ ఖననానికి గొయ్యి తొవ్వలేదని ఎట్టి వృత్తి చేసే వారిని గ్రామస్థులు వెలేశారు. ఈ ఘటన రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామంలో జరిగింది. చివరికి ఆదివారం మధ్యాహ్నం ఎక్స్‌కవేటర్ల సాయంతో గుంత తీసి అంత్యక్రియలు జరిపారు. గ్రామానికి చెందిన బాల తిమ్మయ్య (90) అనారోగ్యంతో శనివారం మధ్యాహ్నం మృతిచెందాడు. శవ ఖననానికి గుంత తవ్వాలని ఎస్సీ కాలనీకి చెందిన ఎట్టివాళ్లకు (సంప్రదాయంగా గుంతలు తవ్వేవారు) సమాచారం ఇచ్చారు. కానీ తాము ఇద్దరమే ఉన్నామని, గుంత తవ్వలేమని పుల్లన్న, ఎలీషా అనే వ్యక్తులు చెప్పారు. దీంతో గ్రామంలోని మిగిలిన కుటుంబాల వారు కూడా ఒప్పించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. దీంతో అంత్యక్రియలకు 24 గంటలకుపైగా సమయం పట్టింది. అంత వరకు అన్నపానీయాలు లేక పిల్లలతో సహా కుటుంబ సభ్యులు ఇబ్బందిపడ్డారు. ఇంట్లో మరణం, పైగా అంత్యక్రియల వివాదంతో కుటుంబ సభ్యుల వేదన గమనించి గ్రామస్థులు ఎక్స్‌కవేటర్ సాయంతో గుంత తీయించారు. అంత్యక్రియలు పూర్తయ్యేందుకు సహకరించారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు ఆగ్రహించి ఎస్సీ కాలనీకి తాగునీరు అందించే పైప్‌లైన్‌ను తొలగించారు. దీంతో కాలనీకి చెందిన 20 కుటుంబాలవారు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. అక్కడితో ఆగక గ్రామస్థులు ఎస్సీ కాలనీని బహిష్కరించారు.



మృతి చెందిన బాల తిమ్మయ్య (ఫైల్)

మాట్లాడితే రూ.5 వేలు జరిమానా

గ్రామంలో ఎవరైన దళితులతో మాట్లాడితే రూ.5 వేలు జరిమానా విధిస్తామని, వాళ్లకు నిత్యావసర సరుకులు అమ్మిన అంగడి యజమానులకు రూ.5 వేలు జరిమానా విధిస్తామని గ్రామస్థులు ఊళ్లో టాంటాం వేయించారు.

పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించిన దళితులు

గ్రామస్థుల బహిష్కరణ నేపథ్యంలో దళితులు ఆదివారం సాయంత్రం రుద్రవరం పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్‌ఐ హనుమంతయ్యతో జరిగిన వివాదాన్ని తెలిపారు. కాలనీలో నలుగురం ఉండేవారమని, ప్రస్తుతం ఇద్దరమే ఉన్నందు వల్ల గుంత తీసే పనికి వెళ్లలేకపోయామని అన్నారు. మరో ఇద్దరిని పిలిపిస్తే పని చేస్తామని చెప్పినా తమపై సాంఘిక బహిష్కారం విధిస్తున్నట్లు టాంటాం వేయించారని వాళ్లు అన్నారు. పైగా తమ కాలనీకి ప్రభుత్వం వేసిన మంచినీరు సరఫరా చేసే పైప్‌లైన్ పగలకొట్టారని, దీంతో నీటి సరఫరా నిలిచిపోయిందని అన్నారు. తమతో ఎవరైనా గ్రామస్థులు మాట్లాడితే రూ.5 వేలు జరిమానా విధిస్తామని ప్రకటించారని తెలిపారు.



కాలనీకి నీరు బంద్ చేస్తున్న గ్రామస్థులు

కొడుకు పుట్టిన రోజుకు కేక్ తీసుకెళ్తూ..

కర్నూలు(రూరల్), డిసెంబరు 31: కొడుకు పుట్టిన రోజుకు కొత్త బట్టలు, కేక్ తీసుకొస్తూ.. మార్గమధ్యంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీకి ఢీ కొట్టడంతో మృత్యువాతడిన ఘటన శనివారం రాత్రి జరిగింది. కర్నూలు తాలుకా ఎస్ఐ గిరిబాబు కథనం మేరకు.. కర్నూలు మండలం గొందిపర్లకు చెందిన గొల్ల జగన్ మోహన్ యాదవ్ (37) శనివారం కర్నూలుకు వచ్చారు. తన చిన్న కుమారుడి అవినాష్ యాదవ్ జన్మదినానికి కొత్త బట్టలు, కేక్ కొని కర్నూలు నుంచి శుక్రవారం రాత్రి తన స్కూటీపై జగన్ గ్రామానికి బయలుదేరారు. గొందిపర్ల గ్రామ మలుపు వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో జగన్ ఎడమ కంటి పైభాగం ట్రాక్టర్‌కు బలంగా కొట్టుకోవడం తో తీవ్రగాయాలై మృతిచెందాడు. గ్రామస్థులు వెంటనే ఆటోలో ఆసుపత్రికి తరలిస్తుండగా పంచలింగాల వద్ద మృతి చెందాడు. జగన్‌మోహన్‌కు భార్య ఉషారాణి, కుమారులు హిమనిష్ యాదవ్ (5), అవినాష్ యాదవ్ (3) ఉన్నారు. కాగా.. ట్రాలీ ఈ.తాండపాడుకు చెందిన శాలన్నదని పోలీసులు గుర్తించారు. బేరింగులు పోవడంతో ట్రాలీని మార్గమధ్యంలోనే ఓవైపు వదిలేశారని ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మృతిచెందిన జగన్‌మోహన్ యాదవ్

భౌతికకాయాన్ని సందర్శించిన నేతలు

జగన్ మోహన్ మృత్యువార్త తెలిసి రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ, మాజీ ఎమ్మె ల్యే మురళీ కృష్ణరెడ్డి, అలంపూరు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి మృతదేహానికి నివాళి అర్పించారు. జగన్ టీజీ వెంకటేశ్ అనుచరుడు. జిల్లా ఎస్సీ, ఎస్టీ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు కూడా.

అవ్వను చంపిన మనవడు

నందికొట్కూరుటౌన్, డిసెంబరు 31 : మద్యానికి బానిసయి మనవడు మత్తులో అవ్వను బండరాయితో మోది చంపాడు. ఎస్ఐ లక్ష్మీనారాయణ కథనం మేరకు.. నందికొట్కూరు పట్టణం మారుతినగర్ కు చెందిన బాలక్రిష్ణ శనివారం మద్యం తాగొచ్చి బంధువులతో గొడవపడ్డాడు. అవ్వ జమ్మక్క (80) గొడవలు వద్దని వారించడంతో బాలక్రిష్ణ పక్కనే ఉన్న బండరాయితో కొట్టడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయింది. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

హత్యాయత్నం కేసు నమోదు

గడివేముల, డిసెంబరు 31: గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన మధుబాషాపై పెసరవాయి గ్రామానికి చెందిన ఉసేన్‌బీ ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయ రెడ్డి తెలిపారు. మధు బాషా భార్యకు ఉసేన్‌బీ దూరపు బంధువు. తమ మధ్య గొడవలకు కారణమవుతోందనే ఉద్దేశంతో మధు బాషా కత్తితో ఉసేన్‌బీని గాయపర్చాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు.

సమాజాభివృద్ధిలో విద్యారంగానిదే ప్రాముఖ్యత: ఎన్ఎండీ ఫరూక్


మాట్లాడుతున్న శాసనమండలి చైర్మన్ ఫరూక్

నంద్యాల, డిసెంబరు 31: సమాజాభివృద్ధిలో విద్యారంగం అత్యంత కీలకమైనదని, విద్యారంగంలో విలువలు, క్రమశిక్షణ కలిగిన వ్యక్తులే లక్ష్యాన్ని అధిగమించగలుగుతారని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. ఆదివారం నంద్యాలలోని నేషనల్ ఎయిడెడ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణ, సన్మాన కార్యక్రమం జరిగింది. మండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఏపీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండీ నౌమాన్, నంది గ్రూపు సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, రైతు సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి బొజ్జా దశరథరామిరెడ్డి, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి టీవీ సుబ్రమ్మణ్యేశ్వరరావు, ఆర్ఐవో వై పరమేశ్వరరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

యజ్ఞంగా భావించండి

- ప్రజలు నిలదీస్తే సంయమనం పాటించండి
- సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరాలి
- జన్మభూమి - మా ఊరు సమీక్షలో ఇన్‌చార్జి మంత్రి కాల్వ

కర్నూలు(కలెక్టరేట్) డిసెంబరు 31: ఐదోవిడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని పవిత్రమైన యజ్ఞంగా భావించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో ఆదివారం ఐదో విడత జన్మభూమి - మా ఊరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు సంయమనం, జవాబుదారీతనంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో 2 నుంచి 11 వ తేదీ వరకు ప్రతి రోజు గ్రామ సభ నిర్వహించి కేటాయించిన అంశంపై చర్చించాలన్నారు. ఈ విడత జన్మభూమిలో ప్రతి నియోజకవర్గానికి 2 వేల మందికి, నోడల్ అధికారి ఆధ్వర్యంలో మరో వంద మందికి పింఛన్లు మంజూరు చేసే అవకాశం కల్పించామన్నారు. అలాగే రూ.230 కోట్ల సబ్సిడీ రుణాలు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 41.71 కోట్లు, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రూ.47.54 కోట్లు రాయితీ, రూ.23వేల కొత్త రేషన్‌కార్డులు, ఉపాధి పథకం కింద రూ.27 కోట్లు, వడ్డీలేని రుణాలు రూ.20 కోట్లు, 2016-17 సంవత్సరానికి మంజూరైన సబ్సిడీ రుణాలు, చంద్రన్నభీమా క్రింద 11,164 మందికి రూ.24 కోట్ల స్కాలర్‌షిప్పులు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ.4 కోట్లు పంపిణీ చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో మూడున్నర సంవత్సరాల్లో సాధించిన అభివృద్ధిపై వివరించాలన్నారు. పరిష్కారం కాని సమస్యలపై ప్రజల నుంచి ఇబ్బందులు ఎదురవుతాయని, అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమకార్యక్రమాలకు రూ.60 వేల కోట్లు, రుణ ఉపశమనం కింద రూ.24,500 కోట్లు, డ్వాక్రా సంఘాల పెట్టుబడి నిధి కింద రూ.11 వేల కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, స్వచ్ఛాంధ్రప్రదేశ్, జలవనరులు, వనం- మనం, విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ తదితర షెడ్యూల్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.



మాట్లాడుతున్న కాల్వ శ్రీనివాసులు

మైనార్టీల్లో అపోహలు..

తలాక్ రద్దు చట్టం చేయడంపై ముస్లింలకు అపోహలు ఉన్నాయని ఎంపీ టీజీ అన్నారు. వారి అభిప్రాయాలను తీసుకుని చట్టం చేసి ఉంటే బాగుండేదని అన్నారు. సున్నితమైన అంశాలపై చట్టాలు చేసే సమయంలో ఆయా వర్గాలతో చర్చించాలని అన్నారు.

వందశాతం పంపిణీ చేయాలి..

ఐదో విడత జన్మభూమిలో వంద శాతం పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎస్వీ కోరారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేర్చే కీలక బాధ్యత అధికారులదేనన్నారు.

పొలాలకు వెళ్లే రోడ్లు వేయండి..

గ్రామాల్లో పొలాలకు వెళ్లే రోడ్లు నిర్మించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మంత్రిని కోరారు. రోడ్లు సరిగ్గాలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు ఈ విషయం లేవనెత్తే అవకాశం ఉందని, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

ఇళ్లు మంజూరు చేస్తారా..?

ఎన్టీఆర్ గృహాలను ఈ జన్మభూమిలో మంజూరు చేస్తారా అని కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ మంత్రిని అడిగారు. నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణం కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దెబ్బతిన్న పైప్‌లైన్ మరమ్మతు చేయించాలని కలెక్టర్‌ను కోరారు.

23వేల కొత్త రేషన్ కార్డులు: కలెక్టర్

జన్మభూమిలో 23 వేల కొత్తరేషన్ కార్డులను పంపిణీ చేస్తామని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. జిల్లాలోని గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో గ్రామ సభల నిర్వహణ కోసం మండల స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. అధికారుల బృందాలకు సంపూర్ణ శిక్షణ ఇచ్చామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఏజేసీ రామస్వామి, డీఆర్వో శశీదేవి తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో సెలవు ఇంకెన్నాళ్లు?

- మూడోసారి పొడిగించుకున్న గంగాధర గౌడ్

కర్నూలు(కలెక్టరేట్)డిసెంబరు,31: వివాదాస్పద అంశంలో సెలవులో వెళ్లిన డీఆర్వో గంగాధరగౌడ్ సోమవారం విధుల్లో చేరాల్సి ఉండగా ఆయన తన సెలవును మరోసారి పొడిగించుకున్నారు. దీంతో మూడోసారి ఆయన సెలవు పొడగించుకున్నట్లయింది. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు ఆయన మొదట సెలవులో వెళ్లారు. ఈ సందర్భంలోనే ఆయన ఒక అక్రమ కారుణ్యనియామకం, ప్రభుత్వ అతిథిగృహంలో రాసలీలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వచ్చాయి. కారుణ్య నియామకంపై జేసీ-2 రామస్వామిని విచారణాధికారిగా కలెక్టర్ నియమించారు. ఈ విచారణకు డీఆర్వో గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన తన సెలవును డిసెంబర్ చివరి వరకు పొడిగించుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ అతిథిగృహంలో రాసలీల ఆరోపణలపై సీసీఎల్‌ఏ నుంచి విచారణకు ఆదేశాలు వెలువడ్డాయి. కలెక్టర్ ఎస్.సత్యనారాయణ శ్రీశైలం ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ సుబ్బారెడ్డిని విచారణాధికారిగా నియమించారు. ప్రస్తుతం జనవరి 1న విధుల్లో హాజరు కావాల్సిన డీఆర్వో తన సెలవును జనవరి 31 వ తేదీ వరకు పొడిగించుకుంటూ తన సెలవు లేఖను కలెక్టర్‌కు తపాలాలో పంపారు.

In The Court of The Addl; Senior Civil Judge Kurnool
EP No.114/2015 O.S.No359/2009

K.Jagan Mohan
S/o Naga Bhushanam
R/o P.Rudravaram (V) Kurnool (M),
Kurnool (Dist)...................... D.Hr

-Vs-

Shaikshavali
S/o Shaik Abdul Nabi
R/o H.No.86/22, Housing board colony, Kurnool City............. J.Dr

వేలం ప్రకటన

పై నంబరు గల EP లో D.Hr J.Dr తాలుకు EP షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని వెలమునకు తెచ్చినాడు వెల వాయిదా తేది: 19-01-2018న వున్న సవాలు దారులు పై వెలం తేదిన పై కోర్టులో ఉదయం 10.30 లకు హాజరై వెలములో పాల్గొనవచ్చు ఇందుమూలములంగా తెలియజేయడమైనది.

Schedule

House bearing No.86/22, (old No.17/21) LIG-1-2 Situated in Survey No.611/1, AP Housing Board Phase-1, Kurnool City, **East:**House of Shasha mohd Jaffar in the same survey number, **West:**LIG House No.3, **North:**Road, **South:**Site of others.
Extent :95 Sq.Yds, Built :855 sq.Ft.
D.Hr. Value 10,00,000/-
Market Value:12,35,950/-
(కోర్టువారి ఉత్తర్వుమేరకు)

G.MADHUSUDHAN REDDY
Advocate/Ex.Govt.Pleader

కేసీ కాల్వకు నీరు



నీరు వదులుతున్న దృశ్యం

కర్నూలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కేసీ కాల్వకు సాగునీరు విడుదల చేశారు. కేసీ కాల్వ కింద 1.4 లక్షల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మినుము, మిరప వంటి పంటలు సాగులో ఉన్నాయి. ఈ పంటలు చేతికి రావాలంటే మార్చి ఆఖరి వరకు సాగునీరు ఇవ్వాలి. అయితే పంట కీలక దశలో ఉన్న సమయంలో సుంకేసుల బ్యారేజీ నుంచి కేసీ కాల్వకు నీటి సరఫరాను నిలిపి వేశారు. సుంకేసులలో 1.15 టీఎంసీలకు నీటి నిల్వలు పడిపోవడంతో నగర ప్రజల వేసవి తాగునీటి అవసరాల కోసం ఇరిగేషన్ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పంట చేతికొచ్చే సమయంలో తడి అందకపోతే సుమారు రూ.1,500 కోట్లకు పైగా పంట దిగుబడులు నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కలెక్టరేట్ ఎదుట సోమవారం ఆందోళన నిర్వహించేందుకు రైతులు సిద్ధపడ్డారు. ఈ సమస్యపై 'నోటికాడికొచ్చాక' అనే శీర్షికన ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనాన్ని ఆదివారం ప్రచురించింది. దీంతో కలెక్టర్ సత్యనారాయణ స్పందించారు. ఇరిగేషన్ ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి, ఇంజనీర్లతో సమీక్షించారు. పంట చేతికొచ్చేవరకు సాగునీరు ఇవ్వాలని, ఒక్క ఎకరా కూడా ఎండిపోనివ్వకూడదని ఆదేశించారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి హంద్రీనీవా మాల్యాల లిఫ్టు నుంచి రెండు పంపులు, ముచ్చుమర్రి లిఫ్టు నుంచి రెండు పంపుల ద్వారా 1,200 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 500 క్యూసెక్కులు కలిపి 1,700 క్యూసెక్కులు ఆదివారం కేసీ కాల్వకు విడుదల చేశారు. పంట చేతికొచ్చేంత వరకు నీటిని ఇస్తామని ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి ఆంధ్రజ్యోతికి తెలిపారు. టీబీ డ్యాం నుంచి కేసీ వాటాగా 3 టీఎంసీలు నది ద్వారా తీసుకోవడానికి ప్రభుత్వానికి నివేదిక పంపామని, రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం ఇండెంట్ ఇచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

» పంట చేతికి వచ్చేవరకు సాగునీరు | ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రూ.5 కోట్లు తాగేశారు

కర్నూలు(ఎక్సైజ్) డిసెంబర్ 31: కొత్త సంవత్సరం వేడుకల్లో మద్యం ఏరులైపారింది. జిల్లా వ్యాప్తంగా రూ.5 కోట్ల మద్యం అమ్ముడుబోయింది. ఆదివారం రాత్రి 12 గంటల వరకు మద్యం, బార్లను తెరిచేలా ఎక్సైజ్ శాఖ అనుమతివ్వడంతో అమ్మకాలు భారీగా పెరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 30వ తేదీ వరకు కోడ్ అమలులో ఉండటంతో రేషియో ప్రకారం మద్యం సరఫరా చేశారు. 31వ తేదీ కోడ్ ఎత్తివేయడంలో ఒక్కరోజే 11,500 కేసుల బీర్లు, 10,500 కేసుల మద్యం అమ్మేశారు. గత ఏడాది డిసెంబరు 31వ తేదీన రూ.3.50 కోట్ల మద్యం తాగేశారు. గత సంవత్సరం పెద్దనోట్ల రద్దు ప్రభావంతో మద్యం అమ్మకాలు తగ్గినట్లు ఎక్సైజ్ అధికారులు వివరించారు.



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

రైతన్నకు నష్టం..



నీట మునిగిన వేరుశనగతో రైతులు

ఎన్నేళ్లకు



శ్రీశైలం డ్యాం గేట్లు ఎత్తిన దృశ్యం

రహస్యం



చెన్నంపల్లి కోటలో తవ్వకాలు

బహుమానం



బొకేలు కొనుగోలు చేస్తున్న యువతులు

వేడుక



కలెక్టర్ బంగ్లాలో వేడుకలు

ఆనందం..



అర్ధరాత్రి నగరంలో సంబరాలు




జిల్లాలో చంద్రబాబు పర్యటన



గిట్టుబాటు ధర లేక మొక్కజొన్న రైతు దిగాలు



జిల్లాలో కృష్ణా అంత్య పుష్కరాలు



ధరలేక దిగాలుపడిన టమోటా రైతు

మరో వసంతం

కొత్త సంవత్సరానికి ఉద్వేగపూరిత స్వాగతం

2018లో వివిధ రంగాల ప్రముఖులు, యువత చేస్తున్న లక్ష్య ప్రకటన

ఈ వసంతం నిన్నటిది, రేపటిది
అందుకే నేటిదీ
కాలంలో కరిగి నూతనోత్సాహంతో
శిరసెత్తి నిలబడుతుంది
కొత్త ఆశల సూర్యోదయంతో
జగమంతా విస్తరిస్తుంది
ఏటా వసంతమే, శిశిరమే
కానీ ఎప్పుడూ వసంతాగమనానికే నిరీక్షణ
కొత్త సంవత్సరమంటే ఆనందోత్సవ వెల్లువ

కర్నూలు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): 2017 తెరవెనక్కి వెళ్లి 2018 ముందుకు వచ్చింది. అర్ధరాత్రి ఘనమైన వేడుకలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఎన్నో కొత్త ఆశలు, ఆకాంక్షలతో కొత్త సంవత్సరం గొప్ప ఆశలు నింపుతోంది. ఈ సందర్భంగా కొత్త సంవత్సరం గురించి జిల్లాలోని ప్రముఖుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.







అక్టోబర్ వరదల్లో హంద్రీనది ఉగ్రరూపం



నగరంలో నూతన సంవత్సర వేడుకలు




ఏటా 1,200 భూ వివాదాల పరిష్కారమే లక్ష్యం



కొత్త సంవత్సరం జిల్లా పరిపాలనలో జేసీగా సరికొత్త పాలనకు నాందీ పలుకుతా. ప్రజా వినతుల కార్యక్రమం లో సగానికి పైగా భూ వివా దాల సమస్యలే వస్తున్నాయి. నెలకు కనీసం వంద చొప్పున ఏడాదికి 1200 తీవ్రమైన, అపరిష్కృతంగా ఉన్న భూ వివాదాలు పరిష్కరించాలనే లక్ష్యంగా పెట్టుకున్నా, ఆర్డీవో, తాహసీల్దార్లను సమాయత్తం చేస్తా. సివిల్ సప్లయ్ విభాగంలో సాంకేతికతను జోడించి మెరుగైన సరఫరాను చేస్తా. ఎమ్మెల్యేస్ పాయింట్లలో అక్రమాలు నివారించేందుకు అన్ని సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు, హమాలీలకు బయోమెట్రిక్ హాజరు విధానం పక్కాగా అమలు చేస్తా. బయోమెట్రిక్‌లో వేలిముద్రలు పడని లబ్ధిదారులకు ప్రతి నెల 6వ తేదీ పక్కాగా బియ్యం పంపిణీ చేసేలా వీఆర్వోలను అక్కడ ఉంచుతా. సివిల్ సప్లయ్ సేవలు మెరుగు పరిచేందుకు జిల్లాలో అదనంగా మరో 10 ఎమ్మెల్యేస్ పాయింట్లను ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నా. యువత చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం పరితపిస్తే ఉజ్వల భవిత ఉంటుంది. ఈ ఏడాది ప్రతి యువత ఒక సాధ్యమయ్యే లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధన దిశగా అడుగులు వేయాలి. **- ప్రసన్న వెంకటేశ్, జాయింట్ కలెక్టర్**

స్వచ్ఛ కర్నూలు లక్ష్యం



2017లో ఈ జిల్లాకు కలెక్టర్‌గా వచ్చా. కొంత కాలమే అయినా పాత సంవత్సరం ఎన్నో తీపి గుర్తులను మిగిల్చింది. అదే ఉత్సాహంతో 2018లో అన్ని రంగాల్లో జిల్లాను నెంబర్-1 స్థానంలో నిలపాలన్నదే నా ప్రధాన లక్ష్యం. ఆయా శాఖల మండలస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులను సమన్వయం చేసి పారదర్శకతను సాధించాలి. కొత్త సంవత్సరంలో నాలుగు లక్ష్యాలను నిర్దేశించుకుని పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తా. సీఎం చంద్రబాబు సైతం లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగండి.. మీ వెంట నేనుంటా అని స్ఫూర్తినిచ్చారు. దీంతో స్వచ్ఛ కర్నూలుగా మార్చాలన్నది తొలి లక్ష్యం. బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలు (ఓడీఎఫ్), ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ప్రతి అంగన్‌వాడీ, పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించేలా ముందుకు సాగుతాం. జిల్లా విద్యాపరంగా వెనుకబడిన మాట నిజమే. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలని రెండో లక్ష్యంగా పెట్టుకున్నా. పక్కాగా అమలు చేస్తా. మాతా శిశు మరణాలను తగ్గించాలన్నది మూడో లక్ష్యం. దీని కోసం అన్ని స్థాయిలో పక్కాగా పని చేయడానికి వ్యూహం ఉంది. ప్రధానంగా గ్రామీణ, పట్టణ పేదల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు కృషి చేస్తాం. ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని నాలుగో లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. ఇప్పటికే సిద్ధాపురం ఎత్తిపోతల పథకం పూర్తి చేశాం. వివిధ దశల్లో ఉన్న పులకుర్తి, పులికనుమ ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడమే కాకుండా హంద్రీ నీవా కాల్వ పరిధిలోని పందికోన జలాశయం కుడి, ఎడమ కాల్వలు, పంట కాల్వలు పూర్తి చేసి కొత్త సంవత్సరంలో సాగునీరు ఇచ్చే దిశగా ముందుకు సాగుతా. 68 చెరువులకు హంద్రీ నీవా నీటిని ఎత్తిపోసే ప్రతిపాదనలు ఇప్పటికే పంపించాం. ఆర్డీఎస్ సర్వే పూర్తి కాగానే ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. ఈ రెండు ప్రాజెక్టులకు ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేలా కలెక్టర్‌గా నా వంతు కృషి చేస్తా. ఈ ఏడాదంతా ఈ లక్ష్యాల సాధన కోసం కృషి చేస్తా. కొత్త సంవత్సరంలో అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు పోవాలని కోరుకుంటున్నాను. **- ఎస్.సత్యనారాయణ, కలెక్టర్**

ప్రజల దగ్గరకే పోలీస్



2017లో జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయి. ఇదే స్ఫూర్తితో 2018లో కూడా నేరాలు తగ్గించేందుకు కృషి చేస్తాం. ఈ ఏడాది ప్రజల వద్దకు పోలీస్ అనే నినాదంతో ముందుకు వెళ్తాం. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇస్తాం. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకుంటాం దొంగతనాలు తగ్గించే దిశగా ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌ను మరింత విస్తృతం చేస్తాం. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు శాయశక్తుల కృషి చేస్తాం. కర్నూలులో ట్రాఫిక్ సేఫ్ సిటీగా రూపొందిస్తాం. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. కళాశాలల్లో, పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేస్తాం. బాల్య వివాహాలు, వరకట్న వేధింపుల్లో మహిళలో చైతన్యం తెస్తాం, ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్‌లో మహిళల రక్షణ కోసం మే ఐ హెల్ప్ యు అనే సెంటర్‌ను ఏర్పాటు చేస్తాం. యాంటీ ఈవ్ టీజింగ్ బీట్లు ప్రారంభించి అమ్మాయిలకు భద్రత కల్పిస్తాం. మట్కా, పేకాటను పూర్తి స్థాయిలో అణిచివేసేందుకు చర్యలు తీసుకుంటాం. జిల్లాలో అన్ని చోట్ల ట్రాఫిక్ బద్ధీకరణకు ఆర్టీఓ, ఇతర శాఖలతో కలిసి ప్రణాళికలు రూపొందించుకుంటున్నాం. ఏ.క్యాంప్‌లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నియంత్రణ కేంద్రాన్ని పోలీస్‌స్టేషన్‌గా ఏర్పాటు చేస్తాం. **- ఎస్పీ గోపినాథ్ జెట్టీ**

ప్రతి ఆటో డ్రైవర్‌కు లైసెన్స్



కొత్త సంవత్సరంలో ఆటో డ్రైవర్లందరికీ లైసెన్సులు ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకు న్నాం. మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా వాహనాలు తనిఖీ చేస్తున్నప్పుడు చాలా మంది లేవని తెలిసింది. ఇలాంటి వారికి ప్రమాదం జరిగితే ఎన్నో కుటుంబాలు వీధిన పడాల్సిందే. కనీసం బీమా కూడా రాదు. 2018లో ఆదోని డివిజన్ పరిధిలోని ప్రతి ఆటో డ్రైవ ర్‌కు డ్రైవింగ్ లైసెన్ ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకున్నాం. ఇప్పటికే ఎల్‌ఎల్ఆర్ మేళాను పక్కాగా అమలు చేస్తూ చైతన్యం తీసుకువస్తున్నాం. 2017లో ప్రభుత్వం ఇచ్చిన వాహన ట్యాక్స్ లక్ష్యాలను 85-90 శాతం సాధిస్తే.. 2018లో వంద శాతం సాదిం చాలన్నది మరో ఆశయం. ఇందుకోసం సెలవుల్లో కూడా పని చేస్తా. ప్రమా దాలు జరగకుండా రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా చేపడుతా. ఉద్యోగ పరంగానే కాదు.. నా వ్యక్తిగత కేరీర్ పరంగా కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకున్నా. బీటెక్ మెకానికల్ ఇంజనీర్, ఎంటెక్ థర్మల్ ఇంజనీర్‌గా పూర్తి చేసిన నేను.. 2018లో బయోఫియోల్‌పై పీహెచ్‌డీ చేయాలనే లక్ష్యం పెట్టుకున్నా. విధి నిర్వహణలో ఎంత ఒత్తిడి ఉన్నా పీహెచ్‌డీ పూర్తి చేస్తా. **- కుసుమ, మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆదోని**

గ్రూప్-1 సాధించడమే ప్రధాన లక్ష్యం



మాది వ్యవసాయ మధ్యతరగతి కుటుంబం. అమ్మానాన్నల సహకారంతో ఎంబీఏ పూర్తి చేశా. చదువు పూర్తి చేసిన వెంటనే మంచి ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు రాసి.. ప్రతిభ చూపి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాదించా. విధుల్లో ఓ పక్క రాణిస్తూ.. డిపారుమెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందాను. అధికారులతో ప్రశంసాపత్రాలు అందుకున్నా. నా ప్రధాన లక్ష్యం గ్రూప్-1. అందుకోసం నిరంతర సాధన చేస్తున్నా. గ్రూప్-2 పరీక్ష లో జిల్లాలో 3వ ర్యాంక్, జోనల్ స్థాయిలో 23వ ర్యాంక్ సాధించా. 2018 జనవరిలో సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుంది. డిప్యూటీ తాహసీల్దార్, ఏసీటీఓ ఏదో ఒక పోస్టు ఖచ్చితంగా వస్తుంది. అంతటితో ఆగాల నుకోలేదు.. 2018లో గ్రూప్-1కు సాధన చేసి లక్ష్యాన్ని చేధించాలన్నదే ప్రధాన ఆశయం. అమ్మనాన్నలు నాగమునెమ్మ, సత్యనారాయణ, భార్య తేజస్విని సహకారం మరువలేనిది. **- ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్, రెవెన్యూశాఖ, కర్నూలు**

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు: సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు: సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, “అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు” అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, “అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు” అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్ నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, “అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు” అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, “అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త” అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, “అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త” అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు” అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త” అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ ‘కుమారుడు” అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. “అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు”. అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, “ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు” అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, “ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య” అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, “ అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు” అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

అడ్మిషన్స్

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018

ఫిల్మ్ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫి, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.

టీవీ కోర్సులు

విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫి, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

Jr. Inter Botany

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.

Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.

2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.

Hydrophytes are 5 types based on the way of developing in water.

1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.

2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.

3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia

4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria

5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :

1) Roots may be absent or poorty developed.

2) In some plants submerged leaves compensate for roots.

3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.

4) In some plants, root caps are replaced by root pockets.

5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.

6) Stem is long, slender and flexible.

7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.

8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :

1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.

2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.

3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.

4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).

5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.

6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.

7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**



Y.Somaprasad Reddy
Senior Faculty

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.

1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus

2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.

Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe

3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :

1) Roots are long with extensive branching spread over wide areas.

2) Root hairs and root caps are very well developed.

3) Stems are usually covered by hairs and or waxy coatings.

4) Stems are stunted, woody, hard and covered with thick bark.

5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :

1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.

2) Epidermal cells are thick walled and may have silica crystals.

3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.

4) Leaves and stem of Calotropis consists of waxy coating.

5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.

6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.

7) Mechanical tissues are very well developed.

8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

ఆళ్లగడ్డ టౌన్

ఆళ్లగడ్డ - రుద్రవరం - చాగలమర్రి - శిరివెళ్ల - ఉయ్యాలవాడ - దొర్నిపాడు

ఘనంగా దస్తగిరి స్వామి జెండా ఊరేగింపు

చాగలమర్రి, డిసెంబరు 31: మండల కేంద్రంలో దస్తగిరిస్వామి పండుగను ముస్లింలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దస్తగిరిస్వామి జెండాను కమిటీ సభ్యులు పురవీధుల గుండా గ్రామోత్సవం చేశారు. గ్రామంలోని గుంతపాలెం వీధికి చెందిన కమిటీ సభ్యులు జెండాతో మల్లేవేముల గ్రామానికి తరలివెళ్లి అక్కడ దస్తగిరిస్వామి జెండాను దర్గాలో కొలువుదీరింప చేసి ప్రత్యేక ఫాతెహాలు ఇచ్చారు. పండుగ సందర్భంగా దర్గా వద్ద భక్తులు ప్రార్థనలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేయాలి'

చాగలమర్రి, డిసెంబరు 31: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన సీపీఎస్ కొత్త విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు నరసింహుడు డిమాండ్ చేశారు. ఎమ్మార్సీ భవనం వద్ద ఎస్టీయూ క్యాలెండర్లు, డైరీలను ఎంఈవో అనూరాధ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్సీ అరియర్స్‌ను వెంటనే మంజూరు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని పాత పద్ధతిలో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో చిన్నవంగలి హెచ్ఎం శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌ఖాదర్, ఆర్థిక కార్యదర్శి శ్రీనాథ్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు శివశంకర్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు, ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ఆళ్లగడ్డ, డిసెంబరు 31: పట్టణంలోని అనంత ఇంటర్ కళాశాలలో నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుకుంటున్న పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష ఆదివారం నిర్వహించినట్లు వివేకానంద విశ్వమానవ సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షకు నియోజకవర్గంలోని పదోతరగతి విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. ఈ పరీక్షను విద్యార్థిని విద్యార్థుల పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలపై నిర్వహించామని వారు చెప్పారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జనవరి 12వ తేదీన యువజన దినోత్సవం, వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని బహుమతులు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

'అందరూ దైవమార్గంలో నడవాలి'

రుద్రవరం, డిసెంబరు 31: అందరూ దైవమార్గంలో నడవాలని ముస్లిం మత పెద్దలు ఆదివారం ముస్లిం సోదరులకు సూచించారు. రుద్రవరం జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల్లో ముస్లిం మత పెద్ద సాదిక్ మాట్లాడుతూ అల్లా మార్గంలో నడిచి పుణ్యఫలాలు పొందాల ని సూచించారు. ఉపదేశం వినేందుకు తువ్వపల్లె, కొండమాయపల్లె,రుద్రవరం, కొత్తపల్లె, నాగులవరం గ్రామాలకు చెందిన ముస్లింలు హాజరయ్యారు. అనంతరం జామియా మసీదులో విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అమీర్‌సా మహబూబ్‌బాషా, హాఫీసాబ్ మహమ్మద్‌నూర్, గఫూర్ సాహెబ్, సద్దార్, సంఘం అధ్యక్షుడు దేవగుడి నజీర్ హుస్సేన్ పాల్గొన్నారు


నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు

'పాడి పరిశ్రమ లాభదాయకం'

చాగలమర్రి, డిసెంబరు 31: పాడి పరిశ్రమ రైతులకు లాభాదాయకమని నంద్యాల విజయా డెయిరీ డిప్యూటీ డైరక్టర్ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చాగలమర్రి విజయా పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ తులసీరామకృష్ణ పదవీ విరమణ పొందడంతో సన్మానసభ ఏర్పాటు చేశారు. రైతుల తోడ్పాటుతో డైరీ అభివృద్ధికి చేయూత అందించారని పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎనిమిది సంవత్సరాల పాటు డెయిరీ అభివృద్ధికి కృషి చేశారని ఆయనఅన్నారు. డీజీఎం శంకర్‌రెడ్డి, బోర్డ్‌ఆఫ్ డైరెక్టర్ రమణారెడ్డి, పశువైద్యాధికారి రమణారావు, డెయిరీ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో పాలడైరీ సిబ్బంది గోపాల్‌రెడ్డి, తిమ్మారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

2017 ముగింపు ప్రార్థనలు

ఉయ్యాలవాడ, డిసెంబరు 31: మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు 2017 ముగింపు ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని హోసన్న మందిరంలో ఆదివారం పాస్టర్ ప్రదీప్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవుడు చేసిన సేవలను, జరిగిన సంఘటనలు స్మరించుకున్నారు. అందరూ ఏసు నామస్మరణ చేస్తూ భక్తితో ప్రార్థించారు. ప్రతి ఒక్కరు ప్రేమ, దయ, దానగుణం కలిగి దేవుడి అనుగ్రహం పొందాలని సూచించారు.

'మద్యం తాగి నడిపితే చర్యలు'

చాగలమర్రి, డిసెంబరు 31: గ్రామాలలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎవరైనా మద్యం తాగి వాహనాలపై వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 31వ తేదీ రాత్రి నుంచి జనవరి 1 ఉదయం 5 గంటల వరకు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో డ్రంక్‌అండ్‌డ్రైవ్ నిర్వహిస్తామని అన్నారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి ప్రత్యేకంగా డ్రంక్‌అండ్‌డ్రైవ్ టెస్టులు నిర్వహించి వీడియో రికార్డింగ్ చేస్తారని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. తాగి వాహనం నడుపుతున్న వ్యక్తి ఆధార్‌కార్డు, పూర్తి సమాచారం సేకరిస్తామని తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేనిదే ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదని ఆదేశించారు. నియమాలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'ప్రభుత్వానికి అనుసంధానకర్తలు సాధికారమిత్రలు'

చాగలమర్రి, డిసెంబరు 31: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు సాధికారమిత్రలని ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఎమ్మార్సీ భవనంలో జరిగిన సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి 35 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరవేసేందుకు ఒక్కో సాధికార మిత్రను నియమించామని తెలిపారు. 35 కుటుంబాలను దత్తత తీసుకొని ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించటం, సమస్యలు ఎప్పటికప్పుడు తెలియపరచటంలో ప్రభుత్వానికి సహకరించేలా చూడాలన్నారు. మండలంలో 460 మంది సాధికారమిత్రలను ఎంపిక చేసి వారికి విడతలవారీగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 350 మందికి శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. సాధికార మిత్రలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణెమ్మ, తహసీల్దార్ మాలకొండయ్య, జడ్పీటీసీ నాగమ్మ, మండల కో-ఆప్షన్ సభ్యుడు మహబూబ్‌బాషా, ఎంఈవో అనూరాధ, వీఆర్వోలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయ్)
భవాని: హలో!
శ్రీరామ మినీ: ప్రాజెక్ట్ జెడ్
ఏవీ: ఒక్క క్షణం
లక్ష్మీప్రసన్న: తొలి పరిచయం
రామలక్ష్మి: కంట్రీస్

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	10
వంకాయలు	30
బంగాళాదుంప	20
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	40
క్యారెట్	40
క్యాబేజీ	30
ముల్లంగి	40
బీరకాయలు	30
దొండకాయలు	30
బీట్‌రూట్	40
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	90

చెన్నకేశవ స్వామికి పూజలు

చాగలమర్రి, డిసెంబరు 31: మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఉత్సవ మూర్తులైన చెన్నకేశవ, శ్రీదేవి, భూదేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వేద పండితులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ధనుర్మాసంలో స్వామిని దర్శించుకోవటం వల్ల పుణ్యఫలం లభిస్తుందని వేద పండితుడు చెప్పారు.

'జయప్రదం చేయండి'

దొర్నిపాడు, డిసెంబరు 31: మండలంలోని ఆయా గ్రామాల్లో 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి వరప్రసాద్ కోరారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. 2న గుండుపాపల, 3న డబ్ల్యూకొత్తపల్లె, 4న డబ్ల్యూగోవిందిన్నె, 5న చాకరాజువేముల, 6న అమ్మిరెడ్డినగర్, అర్జునాపురం, 7న బుర్రారెడ్డిపల్లె, 8న రామచంద్రాపురం, 9న కొండాపురం, 10న క్రిష్టిపాడు, 11న దొర్నిపాడులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ, పీఆర్ఏఈ రామకృష్ణారెడ్డి, హౌసింగ్ ఏఈ రామాంజనేయరెడ్డి, ఏపీఎం రాముడు, ఏపీవో తిప్పన్న, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

ఆళ్లగడ్డ, డిసెంబరు 31: విద్యుత్‌శాఖలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కర్నూలు జిల్లా విద్యుత్ ఎస్ఈ భార్గవరామయ్యకు వినతి పత్రం ఇచ్చినట్లు యూఈఈయూ జిల్లా కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. ఎస్‌పీఎంలో 13 మంది కార్మికులు పని చేయాల్సి ఉండగా కేవలం 8 మందితో పని చేయిస్తూ కార్మికులపై పనిభారం పెంచారని ఆరోపించారు. కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం ఇవ్వటం లేదని వినతి పత్రంలో తెలిపినట్లు చెప్పారు. కార్మికులకు ఏడాదికి రూ.1000 బోనస్, రెండుజతల బట్టలు, బూట్లు ఇవ్వాల్సి ఉండగా అందటం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన ఎస్ఈ భార్గవరామయ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, మౌలాలిబాషా, సుధాకర్, నాగేష్‌గౌడ్, అంజి, మస్తాన్, జనార్దన్ పాల్గొన్నారు


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

దళిత కాలనీలో స్వచ్ఛభారత్

రుద్రవరం, డిసెంబరు 31: మండలంలోని పెద్దకంబలూరు సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో దళిత కాలనీలో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. యువకులు వీధులు శుభ్రం చేశారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవటం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వారు అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని యువకులు పిలుపునిచ్చారు. పారిశుధ్య మెరుగునకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోజిబాబు, యోహాన్, మేరిబాబు, సామెల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


వీధులను శుభ్రం చేస్తున్న యువతీయువకులు

నేటి నుంచి కానుకల పంపిణీ

ఉయ్యాలవాడ, డిసెంబరు 31: మండలంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు సోమవారం నుంచి పంపిణీ చేస్తామని తహసీల్దార్ మోజస్‌ప్రసన్ తెలిపారు. ఆదివారం రేషన్ డీలర్లతో ఆయన సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ సంక్రాంతి కానుకల్లో 6 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిత్యావసర సరుకులను జనవరి 10వ తేదీ లోపు తప్పక పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. అవతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి కానుకలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మం, ఆర్ఐ బాలరాజు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి

శిరివెళ్ల, డిసెంబరు 31: ఆర్టీసీ ఆళ్లగడ్డ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ తరఫున ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నేషనల్ మజ్దూర్ యూనియన్ గౌరవాధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీకాంత్‌రెడ్డికి ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో ఉద్యోగులు, శిరివెళ్ల మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

పట్టాలమ్మకు పూజలు

ఆళ్లగడ్డ, డిసెంబరు 31: పుట్టాలమ్మ క్షేత్రం భక్తులతో ఆదివారం కిక్కిరిసింది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యే పూజలు చేశారు. క్షేత్రంలోని స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు చేసి మొక్కుబడులను తీర్చుకున్నారు. అర్చక బృందం క్షేత్రంలో వెలసిన పుట్టాలమ్మ అమ్మవారితో పాటు శ్రీవల్లి దేవసేన సుబ్రమణ్యేశ్వరస్వామి, పరశురామలింగేశ్వరస్వామి, పార్వతిదేవి అమ్మవారు, కొండపై వెలసిన లక్ష్మీనారసింహులకు సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు చేశారు.

'పేదల సంక్షేమమే ధ్యేయం'

చాగలమర్రి, డిసెంబరు 31: పేదల సంక్షేమమే టీడీపీ ధ్యేయమని పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి కోరారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2న జరిగే జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామాలలో 2014 నుంచి నిర్మించుకున్న ఇళ్లకు కూడా పక్కా గృహాల బిల్లును చెల్లించిన ఘనత టీడీపీదేనన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్రాభి సాధ్యమని ఆయన అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. పేదల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని అన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. చంద్రన్న కానుకలు అందించడం అభినందనీయమన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, పుల్లయ్య, ఖాదర్‌బాషా, సల్లా నాగరాజు, గోపాల్, నరసింహారెడ్డి, దేశంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం: ఏఎస్ఐ


చాగలమర్రి, డిసెంబరు 31: చట్టాలపై అవగాహన అవసరమని ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. చాగలమర్రి కుంచపురి కాలనీలో నివాసం ఉంటున్న గిరిజనులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు స్వస్తి పలికి జీవనోపాధి పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలోఆర్ఐ కేశాల్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.




'నిర్లక్ష్యం వద్దు'

రుద్రవరం, డిసెంబరు 31: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ నిర్లక్ష్యం చేయవద్దని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుశీల, సరిత ఆదేశించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పౌష్టికాహారంతో తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మండలంలోని తువ్వపల్లె గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త రామలక్ష్మమ్మ, ఆయా చెంచమ్మ గొడవపడడంతో వీరిద్దరికి మెమో లు జారీ చేసినట్లు సూపర్‌వైజర్ తెలిపారు.











దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రాజగోపుర నిర్మాణానికి రూ.25 లక్షలు విరాళం



చైర్మన్‌కు చెక్కు అందజేస్తున్న దివ్యజ్ఞానానంద స్వామి

బనగానపల్లె రూరల్, డిసెంబరు 31: జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రమైన నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయ రాజగోపుర నిర్మాణానిక తొగటవీర క్షత్రియ సంఘం వారు రూ.25లక్షల విరాళం అందించారు. ఆదివారం తొగటవీర క్షత్రియ సంఘం గురూజీ దివ్యజ్ఞానానంద స్వామి చౌడేశ్వరీ దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో చైర్మన్‌పీవీ కుమార్ రెడ్డికి చెక్కును దివ్య జ్ఞానానంద స్వామి చేతుల మీదుగా అందించారు. ఆలయ ఆవరణలో తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాంతిరాం హాస్పిటల్ అధినేత శాంతిరాముడు, ఈవో రామానుజన్ పాల్గొన్నారు.

'ఏకీకృత ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలి'



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

నంద్యాల, డిసెంబరు 31: గత రెండు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నంద్యాల ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌరవ ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టుల సానుకూల తీర్పులతో రాష్ట్రపతి ఆమోదంతో సర్వీస్ రూల్స్ ఉత్తర్వులను విడుదల చేసినా అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. హై కోర్డులో ఉత్తర్వులపై ఉన్న స్టేటస్‌కోపై జనవరి 30వ తేదీన విచారణకు రానున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఒక డిప్యూటీ డీఈవోతో పాటు అన్ని ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్ ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎయిడెడ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు హెల్త్ కార్డుల మంజూరుకు గతంలో వైద్య శాఖ మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.398 వేతనం స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పంద ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వడంతో పాటు ఉద్యోగ భద్రత ఇవ్వాలన్నారు. అనంతరం ఎస్టీయూ 2018 డైరీ, జీవో బుక్స్, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, ఎస్టీయూ నాయకులు సోమేసుల చంద్రశేఖర్, పి.ప్రసాద్, నాగేంద్రకుమార్, సుబ్బరాయుడు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

రహదారి భద్రత బ్రాండ్ అంబాసిడర్లుగా

లింగమార్పిడి వ్యక్తులు


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ గోపినాథ్ జెట్టి

కర్నూలు, డిసెంబర్ 31: లింగమార్పిడి వ్యక్తులు రహదారి భద్రతలో బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తారని ఎస్పీ గోపినాథ్ జెట్టీ తెలిపారు. ఆదివారం లింగమార్పిడి వ్యక్తులతో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర

శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్) డిసెంబరు 31: ప్రభుత్వ, పోలీసు అధికారులు, ఉద్యోగులు, బ్యాంకర్లు, రైతులు, అన్ని వర్గాల ప్రజలకు కలెక్టర్ సత్యనారాయణ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. జిల్లా అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

5కే రన్‌కు ఏర్పాట్లు చేయండి: కలెక్టర్


జన్మభూమి చొక్కాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), డిసెంబరు 31: జన్మభూమి-మా ఊరు కార్యక్ర మం సందర్భంగా 7వ తేదీన 5కే రన్ నిర్వహించాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ డీఎస్‌డీవో, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో 5కే రన్ ఏర్పాట్లపై సమీక్షించారు. 7వ తేదీ 2వేల మందితో ఉదయం 8 గంటలకు సి.క్యాంపు సర్కిల్ నుంచి అవుట్ డోర్ స్టేడియం వరకు 5కె రన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నంద్యాల చెక్‌పోస్టు నుంచి డీఎస్‌ఏ అవుట్ డోర్ స్టేడియం వరకు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. సి.క్యాంపు, కలెక్టరేట్, రాజ్‌విహార్, మౌర్యాఇన్, ఐదు రోడ్ల కూడలి, స్టేట్ గెస్ట్‌హౌస్, అవుట్ డోర్ స్టేడియం వరకు తాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పా టు చేయాలని డీఈవోను ఆదేశించారు. కాలేజీ, ఇతర విద్యా సంస్థల విద్యార్థులంతా 5కే రన్‌లో పాల్గొనేలా చూడాలని ఆర్‌టీవో, డీవీఈవోలను ఆదేశించారు. జన్మభూమి లోగో ముద్రించిన టీ షర్టులను కలెక్టర్ పరిశీలించారు. సీపీవో ఆనందనాయక్, డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి, పాల్గొన్నారు.

నేడు మల్లన్నకు వార్షిక ఆరుద్రోత్సవం

- రాత్రి 10గంటలకు లింగోద్భకాల క్రతువులు
- రేపు నందివాహనసేవ
- ఉత్తరద్వార దర్శనం


మల్లన్న మూలవిరాట్టు

శ్రీశైలం, డిసెంబరు 31: శ్రీశైలమల్లికార్జున స్వామివారికి సోమవారం వార్షిక ఆరుద్రోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. ధనుర్మాసంలో వచ్చే ఆరుద్రా నక్షత్రం రోజున లోక కళ్యాణార్థం స్వామివారికి వార్షిక ఆరుద్రోత్సవం జరపడం ఆనవాయితీ. వార్షిక జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని రాత్రి 10గంటలకు లింగోద్భవ కాల రుద్రాభిషేకం, అన్నాభిషేకం క్రతువులు నిర్వహించి మంగళవారం తెల్లవారుజామున స్వామికి ప్రాతఃకాల పూజలు ముగిశాక ఉత్తరద్వార దర్శనం, నందివాహన సేవ, గ్రామోత్సవం జరుపుతారు. వార్షిక ఆరుద్రోత్సవంలో భాగంగా సోమవారం రాత్రి 10 గంటలకు మహాగణపతిపూజ, ఉత్సవ సంకల్పాన్ని పఠిస్తారు. అనంతరం మహన్యాసం జరిపి గర్భాలయ మూలవిరాట్టుకు లింగోద్భవ కాల రుద్రాభిషేకం నిర్వహిస్తారు. పంచామృతాలు, ఫలోదకాలు, మల్లికాగుండ పుణ్య జలంతో 11మంది అర్చకులు, వేదపండితులు రుద్రామంత్రాలను పఠిస్తూ అభిషేకిస్తారు. అనంతరం అన్నాభిషేకం, పుష్ప, బిల్వదళాలతో స్వామివారికి విశేష అర్చనలు జరుపుతారు. మంగళవారం ఉదయం 3గంటలకు మంగళవాయిద్యాలు, 3.30గంటలకు సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజ నిర్వహించి స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వారం గుండా వచ్చి నందివాహనసేవ జరుపుతారు. భక్తులకు ఉత్తరద్వారం గుండా స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. ఉత్సవరులకు నందివాహనసేవ ముగిశాక నందివాహనం అధిష్ఠించిన ఉత్సవమూర్తులకు ఆలయ ఉత్తరమాడవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు. గ్రామోత్సవం ప్రారంభమయ్యాక తిరిగి భక్తులకు 6గంటల నుంచి ప్రధానద్వారం గుండా యథావిధిగా స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు.

ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పుల్లయ్య

కర్నూలు(ఎడ్యుకేషన్), డిసెంబర్ 31: ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా జాతీయ రహదారుల భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ పుల్లయ్యను నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న సుశేశ్వరరావు ఉద్యోగ విరమణ కావడం ఈ పోస్టు ఖాళీ అయ్యింది.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: జవాన్, హలో, ఖాకీ, టైగర్, ఎంసీఏ, **శ్రీరామ:** హలో, **రాజ్:** ఎంసీఎ, **వెంకటేష్ కాంప్లెక్స్:** రాజుగారి గది 2, మహానుభావుడు, జై లవకుశ, **భరత్ కాంప్లెక్స్:** మళ్లీ రావా, హలో, టెన్ **విక్టరీ:** రాజా ది గ్రేట్



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం


2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



దారి కనుక్కోండి

రంగులు వేయండి



పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.

జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు


1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి


జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

బొమ్మ గీయండి



చుక్కలు కలపండి



సహకరిస్తాం

» యూనానీ కాలేజీ అభివృద్ధిపై పూర్వ విద్యార్థులు » ముగిసిన సమ్మేళనం

కర్నూలు(హాస్పిటల్), డిసెంబరు 31: మన రాష్ట్రంలో ఉన్న ఏకైక యునాని వైద్యశాల అభివృద్ధికి సహకరిస్తామని పలువురు యునాని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కర్నూలులోని డాక్టర్ అబ్దుల్ హక్ యునాని మెడికల్ కాలేజ్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ముగిసింది. రెండో రోజు కళాశాల పూర్వ విద్యార్థులు హాజరై తమ గత అనుభవాలను పంచుకున్నారు. 1954 నుంచి 2017 వరకు యునాని వైద్య కాలేజీలో చదువుకున్న విద్యార్థులు బ్యాచ్‌ల వారిగా తమ అనుభూతులు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సయ్యద్ మహబూబ్ పాషా మాట్లాడుతూ 64 ఏళ్ల చరిత్రగల యునాని కాలేజ్ అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలన్నారు. కళాశాలకు పీజీ కోర్సులు రావాల్సి ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.



నృత్యం చేస్తున్న పూర్వ విద్యార్థులు

కంప్యూటరీకరణకు చేయూత ఇస్తా



1996 బ్యాచ్‌కు చెందిన నేను ఆ తర్వాత ఆస్ట్రేలియాకు వెళ్లాను. అక్కడ ఐఐటీఏఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ టెక్నాలజీ కాలేజీని స్థాపించాను. 20 ఏళ్ల తర్వాత కర్నూలు యునాని కాలేజీకి వచ్చాను. పూర్వ విద్యార్థిగా కాలేజీ కంప్యూటరీకరణకు సహకరిస్తాను.

- డాక్టర్ అబ్దుల్ నూర్ అఫ్తాబ్, సిడ్నీ, ఆస్ట్రేలియా


22 ఏళ్ల తర్వాత..



కర్నూలు యునాని కాలేజ్‌లో 1996లో వైద్య విద్య పూర్తి చేశాను. ఆ తర్వాత యూపీ వెళ్లాను. 22 ఏళ్ల తర్వాత మళ్లీ కర్నూలుకు వచ్చాను. క్లాస్‌మెంట్స్‌ను, అధ్యాపకులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది.

- మహమ్మద్ ఆయుబ్ అలీఖాన్, ఉత్తరప్రదేశ్

పీజీ కోర్సులు ప్రారంభించాలి



కర్నూలు యునాని కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం పీజీ కోర్సులు ప్రారంభించాలి. దీనివల్ల పీజీ చదివేవారు హైదరాబాదుకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఈ కాలేజీలో నేను 1980లో విద్య విద్య పూర్తి చేశాను. ఇన్నాళ్లకు స్నేహితులకు కలుసుకోవడం ఆనందంగా ఉంది.

- డాక్టర్ ఉస్మాన్ అలిఖాన్, పూర్వ విద్యార్థి,

శ్రీశైలం

శ్రీశైలంలో నేటి పూజలు

●**స్వామివారి ఆలయం:** సోమవారం ఉదయం 3.30గంటలకు మంగళవాయిద్యాలు, 4గంటలకు సుప్రభాతం, 4.30గంటలకు మహామంగళహారతి, తదుపరి 5గంటల నుంచి స్వామివారి దర్శనాలు, ఆర్జితసేవలు ఉంటాయి.

●**అమ్మవారి ఆలయం:** ఉదయం 5గంటలకు మహామంగళహారతి 5.30గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీ సేవ జరుగుతుంది.

-శ్రీశైలం

ఒక పాయింట్ తగ్గిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

» 141 టీఎంసీలుగా జలాశయ నీటిమట్టం నమోదు



శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్31): శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఒక రోజు వ్యవధిలో ఒక పాయింట్ మేర తగ్గింది. ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి డ్యాం నీటిమట్టం 869.90అడుగులుగా జలాశయ నీటి నిల్వలు 141.3285టీఎంసీలుగా నమోదయ్యాయి. ఇదే సమయానికి శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో, ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుదుత్పత్తి చేయడం లేదు. జలాశయ బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 2,000క్యూసెక్కులు, హంద్రీ-నీవా సుజల స్రవంతికి 2,701క్యూసెక్కుల నీరు, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600క్యూసెక్కుల నీరు మొత్తం జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా 6,301క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి పంప్‌మోడు పద్ధతిలో 2.374మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసి జలాశయానికి 3,575క్యూసెక్కుల నీటిని చేరవేశారు.

సున్నిపెంట బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్టీసీ ఈడీ



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఈడీ రామారావు

శ్రీశైలంప్రాజెక్టు డిసెంబర్31: సున్నిపెంటలో ఉన్న తాత్కాలిక బస్టాండ్‌ను ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు పరిశీలించారు. బస్టాండ్‌లో త్వరలో నూతన షెడ్డు నిర్మించనున్న నేపథ్యంలో ఈడీ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆదివారం ఉదయం బస్టాండ్‌కు చేరుకుని ఆత్మకూరు డీఎం శ్యాంసుందర్ ద్వారా సున్నిపెంట తాత్కాలిక బస్టాండ్ వద్ద చేయనున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సున్నిపెంట బస్టాండ్ పునరుద్ధరణకు ఆర్టీసీ చర్యలు చేపడుతుందని ఈడీ తెలిపారు. బస్టాండ్ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. అలాగే స్థానిక ఏఐటీయూసీ నాయకులు నాగిరెడ్డి, హనుమంతు, ఏఐవైఎఫ్ బి.లక్ష్మయ్య, గంగాధర్ నాయకులు బస్టాండ్ వద్ద నెలకొన్న సమస్యలపై ఈడీకి వివరించారు. బస్టాండ్‌లో వేచిఉండేందుకు సౌకర్యంగా లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, పల్లెవెలుగు బస్సులను పెంచాలని, ఆర్టీసీ ద్వారా కౌంటర్ ఏర్పాటు చేసి ఏ బస్సు ఎప్పుడు వస్తుందో తెలపాలని, కార్గో పాయింట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

» నేటి నుంచి కార్డుదారులకు చెక్కర పంపిణీ » దుకాణాలకు చేరిన సరుకులు

లబ్ధిదారులకు తీపి కబురు

శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబరు 31: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెల్లరేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. సోమవారం నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు అర కిలో చక్కెర పంపిణీ చేయనున్నారు. చక్కెర కోటా ఇప్పటికే అన్ని రేషన్ దుకాణాలకు చేరింది. గత కొన్ని రోజుల నుంచి చెక్కర పంపిణీ నిలిపేసింది. దీంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మళ్లీ ప్రభుత్వం చెక్కర పంపిణీ చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నిరుపేదలకు ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులను మంజూరు చేస్తుంది. తెల్లరేషన్ కార్డుదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీకి నిత్యావసర సరుకులు ప్రతి నెల పంపిణీ చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 29వేల మంది రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. గతంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు బియ్యం, చక్కెర, పామాయిల్, గోధుమపిండి, కిరోసిన్, కందిపప్పు, గోధుమలు పంపిణీ చేసేవారు. కొన్ని సంవత్సరాల తరువాత బియ్యం, చక్కెర, కిరోసిన్, గోధుమలు మాత్రమే పంపిణీ చేసింది. అయితే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొమ్మిది రకాల నిత్యావసర సరుకులను నిలిపివేశారు. అటుతరువాత కేంద్ర ప్రభుత్వం కిరోసిన్, చక్కెరకు సబ్సిడీ ఇవ్వలేమని చేతులెత్తేయడంతో గత ఆరు నెలల నుంచి బియ్యం ఒక్కటే సరఫరా చేస్తున్నారు. శ్రీశైలం మండలంలో శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు గ్రామాల పరిధిలో 11రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఆయా దుకాణాల పరిధిలో సుమారు 7వేల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజాపంపిణీ వ్యవస్థపై సీఎం రేషన్ దుకాణాల్లో చక్కెరను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. దీంతో సోమవారం రేషన్‌దుకాణాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అంత్యోదయ అన్నయోజన కార్డులకు గత నాలుగు నెలల నుంచి కార్డుకు కిలో చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఈ నెల నుంచి తెల్లకార్డుదారులకు కూడా కార్డుకు అర కిలో దర రూ.10చొప్పున పంపిణీ చేయనున్నారు. చక్కెర పంపిణీతో దీంతో తెల్లకార్డుదారులకు కొంత ఊరట కలుగుతుంది.



సున్నిపెంటలో రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులు(ఫైల్)

అన్ని సరుకులు పంపిణీ చేయాలి



ప్రభుత్వం కార్డుదారులకు చక్కెరను పంపిణీ చేయడం శుభపరిణామం. అలాగే కార్డుదారులకు అన్ని రకాల నిత్యావసర సరుకులు సబ్సిడీతో రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయాలి. కిరోసిన్‌ను కూడాతిరిగి పునరుద్ధరించాలి.

- **ఆదిలక్ష్మమ్మ, కార్డుదారురాలు**

కేజీ చక్కెర ఇవ్వాలి



అంత్యోదయ అన్నయోజన కార్డులకు కేజీ చొప్పున, తెల్లకార్డుదారులకు అర కేజి చొప్పున పంపిణీ చేస్తున్నారు. అలా వ్యత్యాసాలు లేకుండా అన్ని కార్డుదారులందరికీ కేజి చొప్పున పంపిణీ చేయాలి. చక్కెరను పునరుద్ధరించినందుకు ధన్యవాదాలు.

- **రాములమ్మ, కార్డుదారురాలు**

మూన్నాళ్ల ముచ్చట కాకూడదు



రేషన్‌దుకాణాల ద్వారా చక్కెర పంపిణీని స్వాగతిస్తున్నాం. ఇది మూన్నాళ్ల ముచ్చట కాకుండా రెగ్యులర్‌గా ప్రతి నెల కార్డుదారులకు అందించాలి. రేషన్ దుకాణాలను విలేజ్‌మాల్స్‌గా చేసే ప్రక్రియను వ్యతిరేకిస్తున్నాం. రేషన్ దుకాణాల ద్వారానే అన్ని నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి.

- **జి.నాగసైదయ్య, సీపీఎం మండల కార్యదర్శి**

గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి

» ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె రామశేషు

» ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



మాట్లాడుతున్న పీవో కె. రామశేషు



విజేత జట్టుకు కప్పును అందజేస్తున్న పీవో

శ్రీశైలంప్రాజెక్టు, డిసెంబర్31: క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.రామశేషు తెలిపారు. సన్‌షైన్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. మొదటి విజేత శ్రీశైలం ఎస్‌బీఎంఎస్ టీం నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.రామశేషు, సున్నిపెంట ఎస్ఐ హెచ్.ఓబులేసులు విజేతలకు బహుమతులను అందించారు. మొదటి విజేతకు రూ.20వేల నగదు, కప్పు, ద్వితీయ విజేత ఆత్మకూరు జట్టుకు రూ.15వేలు, తృతీయ విజేతగా నిలిచిన లింగాలగట్టు జట్టుకు రూ.8వేలు అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సీరీస్, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బోలర్‌లకు కూడా బహుమతులను అందించారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ యువత క్రీడలలో రాణించాలన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అన్నారు. ప్రభుత్వం కూడా క్రీడలపై ప్రత్యేక దృష్టిసారిస్తూ విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు గఫార్ భాషా, రామారావు, జార్జిబాబు, జనార్దన్, బెనహర్, కాంట్రాక్టర్ కె.భాస్కరరావు, క్లాస్-1 కాంట్రాక్టర్ మర్రిపూడి పాపారావు, భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పి.పులిరాజు, బీజేపీ అధ్యక్షులు సోమిశెట్టి మల్లికార్జున, హెల్త్‌ఇన్‌స్పెక్టర్ నాగరాజు, మల్లికావలి, ఆపిల్ రెస్టారెంట్ యజమాని కిషోర్‌ఖాన్, వీఆర్వోలు రవినాయక్, కోటేశ్వరరావు, డీవీ.సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సన్‌షైన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు రాయళ్ల విజయ్, వి.నాగరాజు, వి.కమలాకర్, వై.రవికుమార్, రజాక్, రోహిత్, గాలిరాజు, నాగెళ్ల బాబు, సురేష్, జె.బాబు, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 5
ఆత్మకూరు
ఆత్మకూరు - పాములపాడు - కొత్తపల్లి - వెలుగోడు
కర్నూలు • సోమవారం 1 జనవరి 2018
www.andhrajyothy.com

రైతులకు పరిహారం పంపిణీ

ఆత్మకూరురూరల్, డిసెంబరు 31: వన్యప్రాణుల దాడిలో పాడిపశువులను కోల్పోయిన బాధితులకు ఆదివారం బైర్లూటి రేంజ్ అధికారి శంకరయ్య పరిహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సిద్ధాపురం గ్రామానికి చెందిన రాజుకు రూ.8వేలు, శివశంకర్ అనే రైతుకు రూ.13వేల పరిహారాన్ని పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పాడిపశువులను రైతులు అడవుల్లోకి పంపించకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది ఎఫ్ఎస్‌వోలు సుదర్శనగౌడ్, వెంకటరమణగౌడ్ ఉన్నారు.

రేపటి నుంచి జన్మభూమి మాఊరు

కొత్తపల్లి, డిసెంబరు 31: కొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 2న ఎర్రమఠం, 3న ముసలిమడుగు, 4న శివపురం, పెద్దగుమ్మడాపురం, 5న గోకవరం, 6న ఎదురుపాడు, 7న నందికుంట, 8న దుద్యాల, 9న కొక్కెరంచ, 10న గువ్వలకుంట్ల, వీరాపురం, 11న కొత్తపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి మండలంలోని అధికారులతో పాటు సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. కాగా జనవరి 1వ తేదిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులతో ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. అలాగే ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని పేర్కొన్నారు.

ఆత్మకూరురూరల్, డిసెంబరు 31: మండలంలోని జనవరి 2వ తేది నుంచి ఆయా గ్రామాల్లో జన్మభూమి - మాఊరు సదస్సులు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో శశికళ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ 2న పిన్నాపురం, ఇందిరేశ్వరం 3న, కురుకుంద, వడ్లరామాపురం, 4న కృష్ణాపురం, శ్రీపతిరావుపేట, 5న సిద్ధాపురం, 6న సిద్దేపల్లి, 7న అమలాపురం, 8న ముష్టేపల్లి, 9న నల్లకాల్వ, 10న బాపనంతాపురం, 11న కరివేన గ్రామాల్లో జన్మభూమి - మాఊరు సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పాములపాడు, డిసెంబరు 31 : మండలంలో 2 నుంచి జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల నోడల్ అధికారి మస్తాన్‌వలి అధికారులకు ఆదేశించారు. ఆదివారం మండల పరిషత్ సమావేశ భవనంలో మండల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమానికి సిద్ధంగా కావాలని, ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. 2న సంక్షేమ పథకాలు, 3న వైద్యం, 4న స్వచ్ఛాంధ్ర, 5న విద్య, 6న గ్రామాల్లో మౌళిక సదుపాయాలు, 7న తాగునీటి వనరులు, 8న వ్యవసాయ, అనుబంధ శాఖలు, 9న విజన్-2020 , 10న జీవనోపాధుల పెంపకం, 11న సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. మండలాధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో దశరథరామయ్య, తహసీల్దార్ నాగేంద్రరావు, ఏవో విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్ఐ ధనుంజయ, అధికారులు పాల్గొన్నారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

పాములపాడు, డిసెంబరు 31: మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి ఒక పంపు ద్వారా 350 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు కేసీ కెనాల్ ఏఈ నరేష్ ఆదివారం తెలిపారు. సుంకేసుల జలాశయం నుంచి కేసీ కాల్వకు నీటి విడుదల పూర్తిగా నిలిచిపోయింది. దీంతో మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కేవలం ఒక పంపు నుంచి 350 క్యూసెక్కుల నీటిని కేసీ కెనాల్‌కు వదులుతున్నట్లు ఏఈ వివరించారు. మండలంలోని శాంతినిలయం లాకెన్స్‌ల వద్దకు 160 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతోందని అక్కడి నుంచి తూడిచెర్ల ఉపకాల్వకు మాత్రమే నీటి విడుదల చేపడుతున్నట్లు వెల్లడించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

శ్రీశైలంప్రాజెక్టు డిసెంబర్31: సున్నిపెంట బస్టాండ్‌కు సమీపంలో నివాసం ఉంటున్న శివకుమార్ ఆచారి(28) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సున్నిపెంట పట్టణంలో గత కొంతకాలంగా శివకుమార్ ఆచారి హమాలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. గత మూడు రోజులుగా ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఆదివారం ఉదయం అపస్మారక స్థితిలో పడిఉన్న శివను స్థానికులు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు మృతుని తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఓబులేషు తెలిపారు.

ఆత్మకూరు సినిమాలు

రంగమహాల్	- ఎంసీఏ
లక్ష్మీరంగ	- హలో
షిర్డీసాయి	- 2కంట్రీస్
వెలుగోడులో :	
రంగమహాల్	- హలో

బనగానపల్లె టౌన్

ప్రజలు సుఖశాంతులతో జీవించాలి: ఎమ్మెల్యే

బనగానపల్లె, డిసెంబరు 31: నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఆయన నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలదండలు తీసుకురావద్దని కోరారు.

వడ్డెర సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె, డిసెంబరు 31: వడ్డెర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వడ్డెర సంఘం కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు అధ్యక్షతన తాలుకా మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవస్థలో మార్పులకు అనుగుణంగా వడ్డెరులు మార్పు చెందాలన్నారు. ప్రభుత్వం వడ్డెర సొసైటీలకు రుణాలు ఇస్తున్న విషయం తెలియకపోవడం శోచనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల ఛైర్మన్ బండారు అంజనారాజు మాట్లాడుతూ వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని, కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకు ఎమ్మెల్యే సహరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జగతి రావు, రాజుబాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి

ఆర్థిక సాయం పంపిణీ

కొలిమిగుండ్ల: డిసెంబరు 31: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లెకు చెందిన గొల్ల వెంకటరాముడు అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరయిన రూ.76వేల చెక్కును ఆదివారం టీడీపీ జిల్లా కార్యదర్శి నంద్యాల రామేశ్వర రెడ్డి పంపిణీ చేశారు. వెంకటరాముడుకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సహకారంతో వెంకటరాముడుకు ఆర్థిక సాయం మంజూరైంది. కార్యక్రమంలో సీసీ రమణారెడ్డి పాల్గొన్నారు.


లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న రామేశ్వర రెడ్డి

బలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కోవెలకుంట్ల: డిసెంబరు 31: పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ ఆవరణలోని బలిజ సంఘం కార్యాలయంలో ఆ సంఘం మండలాధ్యక్షుడు లాయర్ మురలీ అధ్యక్షతన 2018 క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ బలిజలను బీసీల్లో చేర్చడానికి అసెంబ్లీ ఆమోదం పొంది పార్లమెంట్ ఆమోదం కోసం గవర్నర్‌తో సంతకం చేసి పంపించడం హర్షించదగిన విషయమని, చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సెక్రటరీ శ్రీనివాసులు, కోశాధికారి మోహన్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బలిజ సంఘం నాయకులు

అందరి జీవితాల్లో వెలుగు నిండాలి

• చల్లా

అవుకు, డిసెంబరు 31: 2018 నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నట్లు కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా చల్లా మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు

కోవెలకుంట్ల: డిసెంబరు 31: స్థానిక ఎంపీపీ పాఠశాలలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో 2018 నూతన క్యాలెండర్‌ను ఆదివారం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులతో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమి గ్రామ సభలు విజయవంతం చేయండి

బనగానపల్లె, డిసెంబరు 31: జన్మభూమి గ్రామ సభలు విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సోమశేఖర రెడ్డి అధికారులను కోరారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో మీర్‌ఫజుల్ అలిఖాన్ భవనంలో మండల ఉపాధ్యక్షుడు శివలింగారెడ్డి అధ్యక్షతన జన్మభూమి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో వెంకటరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయంలో గ్రామ సభలు జరుగుతాయని తెలిపారు.















బేతంచెర్లలో సందడి

బేతంచెర్ల, డిసెంబరు 31: నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో ఆదివారం పట్టణంలో సందడి నెలకొంది. కిరాణ, వస్త్ర దుకాణాలు, పూలు, పండ్ల అంగళ్లు, బేకరీలు కిక్కిరిశాయి. చిన్నారులు కేక్‌లు, చాక్లెట్లు కొనేందుకు ఎగబడ్డారు.


విక్రయానికి సిద్ధంగా ఉంచిన కేక్‌లు

రేపటి నుంచి జన్మభూమి గ్రామసభలు

బేతంచెర్ల, డిసెంబరు 31: మండలంలో 2న అంబాపురం, ఆర్‌ఎస్ రంగాపురం, 3న గూటుపల్లె, తవిశికొండ, 4నరహీమాన్‌పురం, హెచ్ కొట్టాల, 5న అంబాపురం, కొత్తపల్లె, 6న ఎం పెండేకల్, ముద్దవరం, 7న గోర్లగుట్ట,కొలుములపల్లె, 8న బుగ్గానిపల్లె, సిమెంట్‌నగర్, 9న యంబాయి, సంకలాపురం, 10న సీతారామాపురం, గోరుమానుకొండ, 11న బేతంచెర్ల, కనుమకింది కొట్టాల గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతుందని ఎంపీడీవో మోహన్‌కుమార్ తెలిపారు. సభలకు ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

జన్మభూమిని విజయవంతం చేయండి :ఎంపీడీవో

బేతంచెర్ల, డిసెంబరు 31: ప్రభుత్వం సామాజిక వికాసం, కుటుంబ వికాసం పెంపొందించేందుకు గ్రామాల్లో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ఐకమత్యంతో విజయవంతం చేయాలని బేతంచెర్ల ఎంపీడీవో మోహన్‌కుమార్ సూచించారు. ఆదివారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ క్రిష్ణమ్మ అద్యక్షతన జన్మభూమి కార్యక్రమంపై అధికారులతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతంచెర్ల మండలంలో జన్మభూమి కార్యక్రమం ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు, వీఆర్వోలు , సర్పంచులు పాల్గొని ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంఈవో సోమశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుశేఖర్, పశువైద్యాధికారి అమృతకుమార్ రెడ్డి, వ్యవసాయాధికారి సుధాకర్, బేతంచెర్ల జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు ముస్తాబు


బనగానపల్లె, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలకు బనగానపల్లె పట్టణం ముస్తాబు అయింది. పోలీసులు బ్యానర్లు, ఫ్లెక్సీలను నిషేధించడంతో పట్టణంలో పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు కనిపించలేదు. వేడుకలు జరుపుకోవడానికి వివిధ రకాల అలంకరణ సామగ్రి కొనుగోలుకు వచ్చిన జనంతో పట్టణం కిక్కిరిసింది. బేకరీ దుకాణాలు, వస్త్ర దుకాణాలు కిక్కిరిశాయి. ఆపిల్ పండ్ల ధరలు బాగా పెరిగాయి. కిలో రూ.100 నుంచి రూ.120 వరకు అమ్మకాలు సాగాయి. కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో పోలీసులు డంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదుకు సిద్ధమవుతున్నారు. రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అల్లర్లు సృషిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రాకేష్ హెచ్చరించారు.

రేపటి నుంచి జన్మభూమి- మాఊరు

అవుకు, డిసెంబరు 31: అవుకు మండలంలో 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారులతో జన్మభూమిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2న కొండమనాయునిపల్లె, జూనుంతల, 3న ఉప్పలపాడు, శింగనపల్లె, 4న మంగంపేట, అన్నవరం, 5న వేములపాడు, గుండ్లశింగవరం, 6న శివవరం, చెన్నంపల్లె, 7న మెట్టుపల్లె, రామవరం, 8న అవుకు, కునుకుంట్ల, 9న రామాపురం, చెర్లోపల్లె, 10న చనుగొండ్ల, సంగపట్నం, 11న సుంకేసులలో గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల: డిసెంబరు 31: మండలంలో 2న కమ్మవారిపల్లె, పెద్దవెంతుర్ల, 3న బెలుం శింగవరం, బెలుం, 4న చింతలాయిపల్లె, అంకిరెడ్డిపల్లె, 5న పెట్నికోట, గొర్విమానుపల్లె, 6న బి ఉప్పలూరు, నందిపాడు, 7న కోటపాడు, ఎర్రగుడి, హనుమంతుగుండం, తిమ్మనాయునిపేట, 8న లక్ష్మీపల్లె, కల్వటాల, ఇటిక్యాల, 9న బందార్లపల్లె, కనకాద్రిపల్లె, తుమ్మలపెంట, 10న అబ్దుల్లాపురం, తోళ్లమడుగు, 11న మీర్జాపురం, కొలిమిగుండ్ల, గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గ్రామ సభలు జరు గుతాయని ఎంపీడీవో శోభారాణి తెలిపారు. గ్రామసభను అధికారులంతా హాజరుకావాలని ఆమె కోరారు.







'హామీలు నెరవేర్చాలి'


డోన్(రూరల్), డిసెంబరు 31: డోన్ నియోజకవర్గంలోని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని చెరువులకు హంద్రీ-నీవా ద్వారా నీటిని నింపి డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి మాట నిలబెట్టుకోవాలన్నారు. పేదలకు డోన్ పట్టణ సమీపంలోని రుద్రాక్షగుట్టలో ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు, అనుబంధ సంఘాల నాయకులు సుంకయ్య, నక్కిశ్రీకాంత్, మోటారాముడు పాల్గొన్నారు.


3న మహా అన్నదానం

డోన్, డిసెంబరు 31: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో 3న మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు ఆదివారం తెలిపారు. పట్టణంలోని భక్తులతోపాటు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.









డోన్
డోన్- వెల్దుర్తి - క్రిష్ణగిరి - ప్యాపిలి

హక్కుల కోసం ఉద్యమం

డోన్(రూరల్), డిసెంబరు 31: హక్కుల సాధన కోసం ఉద్యమించాలని మాదాసి కురువ సంఘం డోన్ నియోజకవర్గ అధ్యక్షుడు అలెబాదు వెంకటప్ప పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని సోంపురం గ్రామంలో గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటప్ప మాట్లాడారు. ప్రభుత్వం మాదసి కురువలను ఎస్సీలుగా గుర్తించేంత వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లికార్జున, నూతన కమిటీ నాయకులు రాముడు, నాగేషు, మద్దయ్య, ఎల్లక్రిష్ణ పాల్గొన్నారు.

కొత్త ఆశలతో...





ప్రత్యేక కౌంటర్లలో సిద్ధం చేసిన కేక్‌లు



అమ్మకానికి ఉంచిన బొకేలు

- కిటకిటలాడిన దుకాణాలు
- బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

డోన్, డిసెంబరు 31: కాలగర్భంలో మరో సంవత్సరం కలిసిపోయింది. కొత్త ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్నారు. ఎన్నో ఆశలు.. ఎన్నెన్నో ఆకాంక్షలతో.. న్యూఇయర్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాట్లు చేశారు. న్యూఇయర్ సంబరాలకు డోన్ పట్టణం ముస్తాబైంది. పట్టణంలోని స్వీట్, బేకరీలు, దుకాణాలకు కొత్త శోభ వచ్చేసింది. బేకరీల వద్ద ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి న్యూఇయర్ కేక్‌లను సిద్ధం చేశారు. స్వీట్ షాపుల్లో కొత్త రకాల స్వీట్లను తయారు చేసి అమ్మకాలకు సిద్ధం చేశారు. పూల దుకాణాల్లో బొకేలను సిద్ధం చేశారు. పట్టణంలోని పలు దుకాణాలు యువతతో కిటకిటలాడుతున్నాయి. చిన్నారుల సందడి మొదలైంది. న్యూఇయర్ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ బందోబస్తు చర్యలు చేపట్టింది.

క్యాండిల్ వెలుగులతో స్వాగతం

పట్టణంలోని సత్యాన్వేషణ గ్రంథాలయంలో క్యాండిల్ వెలుగులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ప్రార్థన సమయం నిర్వహకుడు జాన్‌ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రంథాలయంలో చిన్నారులతో కలిసి క్యాండిల్స్‌ను వెలిగించి న్యూఇయర్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఆదాం, సుధాకర్, ఆర్ఎంపీ మహమ్మద్ రఫి, ప్రమోద్‌కుమార్, ధనుంజయ, రామాంజనేయులు, మహమ్మద్ బాషా పాల్గొన్నారు.



క్యాండిల్ వెలుగులతో స్వాగతం పలుకుతున్న చిన్నారులు

'మహాసభను జయప్రదం చేయండి'

వెల్దుర్తి, డిసెంబరు 31: పట్టణంలో ఈ 2న జరిగే సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మాధవస్వామి విజ్ఞప్తి చేశారు. ఆదివారం వెల్దుర్తి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి మురళీనాయుడు అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాలకు అన్యాయం చేశాయన్నారు. రైతులను నట్టేట ముంచాయన్నారు. రైతులకు అండగా సీపీఐ నిలిచి పోరాడుతుందన్నారు. ఈ మహాసభకు రైతులు, ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు క్రిష్ణ కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు నాగమద్దయ్య, యేసయ్య, నాగరాజు, చంద్రశేఖర్, హరిప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు హరి, నాగరాజు, క్రిష్ణ పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

డోన్, డిసెంబరు 31: డోన్ మున్సిప్వాలిటీలో రేపటి నుంచి నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదివారం విజ్ఞప్తి చేశారు. 2వతేదీన పట్టణంలోని 1, 12వ వార్డులలో, 3న 2, 3వవార్డులలో, 4వతేదీ 4, 5వవార్డులలో, 5న 6, 7వవార్డులలో, 6న 10, 11వవార్డులలో, 7న 8, 9వవార్డులలో, 8న 13, 14వవార్డులలో, 9న 15, 16వవార్డులలో, 10న 17, 18వవార్డులలో, 11వతేదీన 19, 20వవార్డులలో జన్మభూమి కార్యక్రమం ్రా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

'సీపీఐ నూతన కార్యవర్గం ఎన్నిక'

డోన్(రూరల్), డిసెంబరు 31: డోన్ సీపీఐ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ మహాసభలో నూతన కమిటీని జిల్లా కమిటీ ప్రకటించింది. నియోజకవర్గ కార్యదర్శి రంగనాయుడు, పట్టణ కార్యదర్శిగా నక్కిశ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు సుంకయ్య, రాధాక్రిష్ణ, మోటారాముడు, పులిశేఖర్, నాగరాజు, శివన్న హర్షం వ్యక్తం చేశారు.

రేపు పూడిచెర్లలో బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు, డిసెంబరు 31: మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో వెలసిని సకల జనుల మాత మహోత్సవాల సందర్భంగా ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో 2న తెలుగు రాష్ట్రాల రాష్ట్రస్థాయి పాలబండ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొను ఎద్దుల యజమానులు ప్రవేశ రుసుం రూ.500 చెల్లించి రషీదు పొందాలన్నారు. గెలుపొందే ఎద్దుల యజమానులకు మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదో బహుమతులు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.3 వేలు నగదు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

హిందూ సమాజాన్ని గౌరవించాలి: సమరసత

ఓర్వకల్లు, డిసెంబరు 31: హిందూ సమాజాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని సమరసత సేవా ఫౌండేషన్ నంద్యాల డివిజన్ కన్వీనర్ మధువారెడ్డి అన్నారు. మండల పరిధిలోని సోమయాజులపల్లె షిరిడీ సాయిబాబా దేవాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధువారెడ్డి, యోగేశ్వరరెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు మాట్లాడుతూ హిందూ తత్వం నిలపడానికి మూలస్తంభాలైన గుడి, బడి తల్లి ఒడి అన్నారు. ధర్మాచరణకు విద్య, సంస్కారం, మానవత్వం విలువలు అవసరమన్నారు. ఇప్పటి సమాజంలో ఈ సంస్కారం కుంటుపడిందన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ధర్మప్రచారక్‌ల పని ఎంతో గొప్పదన్నారు. హిందూ సమాజం ప్రతి వ్యక్తి గౌరవంగా బతకాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఛత్రపతి సుభాష్ చంద్రబోస్‌లా తయారు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచారక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ధర్మ ప్రచారక్ సభ్యులు

ఎమ్మెల్సీ కేఈకి అభినందన



ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్‌కు అభినందనలు తెలుపుతున్న డాక్టర్ శంకర్‌శర్మ

కర్నూలు(హాస్పిటల్), డిసెంబరు 31: కర్నూలు ఎమ్మెల్సీగా ఎన్నికైన కేఈ ప్రభాకర్‌ను ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ బి.శంకర్‌శర్మ అభినందించారు. ఆదివారం ఎమ్మెల్సీ ఇంట్లో కేఈని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్‌శర్మ మాట్లాడుతూ వెనుకబడిన జిల్లాను కేఈ ప్రభాకర్ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయాలని కోరారు.

ఉచిత భోజన పథకం

కర్నూలు(హాస్పిటల్), డిసెంబర్ 31: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శాంతి ఆశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నిత్య మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నట్లు గురువు తెలిపారు. ఆదివారం ఏ.క్యాంప్‌లోని కర్నూలు హెల్త్ క్లబ్‌లో ఆయన విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎనిమిది జూనియర్ కాలేజీలు, తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లాలోని రెండు కాలేజీల్లో 6 వేల మంది విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నామని, 2018లో అన్ని ప్రభుత్వ కాలేజీల్లో ఈ పథకాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(ఎక్సైజ్)డిసెంబరు, 31: నగరరంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో జిల్లా తొగట వీరక్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. సంఘం నాయకుడు సర్వేశ్వరయ్య మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికీ శుభం జరగాలని అన్నారు. నాయకులు పోలిశెట్టి నాగలక్ష్మయ్య, నరహరిదాసు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు

కర్నూలు(న్యూసిటీ)డిసెంబరు, 31: ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన కేఈ ప్రభాకర్‌కు కమ్మసంఘం ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కేఈ స్వగృహంలో కమ్మ సంఘం అధ్యక్ష,కార్యదర్శులు డా.కృష్ణమోహన్, రాజశేఖర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ ఆయనను కలిసి ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

‘టెట్ శిక్షణతో అభ్యర్థులకు మనోధైర్యం’



సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాలువ శ్రీనివాసులు)

కర్నూలు(కార్పొరేషన్), డిసెంబరు 31: టెట్ శిక్షణతో నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు మనోధైర్యం కలుగుతుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత టెట్ డీఎస్సీ కోచింగ్ సెంటర్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని నిరుద్యోగ అభ్యర్థులకు శిక్షణ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు దీటుగా ఉచిత టెట్ కోచింగ్ సెంటర్‌లో అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో గుర్తింపు పొందిన శిక్షణ కేంద్రాల నుండి ప్యాకల్టీని ఏర్పాటు చేశామన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులకు హిమాలయ గురుజీ భోజన సౌకర్యం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల్లో ఒకేసారి డీఎస్సీ నిర్వహించగా నాలుగేళ్ల టీడీపీ పాలనలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వైవీ శిబయ్య, అరుణాచలం రెడ్డి, షంషుద్దీన్, టీడీపీ నగర అధ్యక్షులు షరీప్, పోతురాజు రవికుమార్ పాల్గొన్నారు.

తూనికలు కొలతల శాఖ దాడులు

కర్నూలు(సీ.క్యాంప్), డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్‌లను అమ్ముతున్న పలు దుకాణాలపై ఆదివారం తూనికలు కొలతల శాఖ అధికారులు దాడులు చేశారు. లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ గోపిక్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌స్పెక్టర్ జిలానిబాషా తన సిబ్బందితో నగరంలోని బేకరీలు, షాపింగ్ మాల్స్‌లపై మెరుపుదాడులు చేశారు. కేజీ, అరకేజీల కేక్‌లను తక్కువ తూకాలతో అమ్ముతూ వినియోగదారులను మోసం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. రెండు కేజీల కేక్‌లో 300 గ్రాముల తక్కువ తూకం చూపడంతో 4 కేసులు, ఎమ్మార్పీ ప్యాకింగ్ వివరాలు లేనివి 2 కేసులు పుల్లారెడ్డి, క్రిష్ణా, దుర్గా స్వీట్స్, అయ్యంగారు బేకరీలపై దాడులు చేసి కేసులు నమోదు చేశారు.



తూకాలు సరిచూస్తున్న అధికారులు

‘మతసామరస్యాన్ని కాపాడాలి’

కర్నూలు(న్యూసిటీ) డిసెంబరు, 31: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన రాజమహేంద్రవరం మస్జీద్ మౌజన్ మహ్మద్ హత్య ఘటనలో నిందితులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి మత సామరస్యాన్ని కాపాడాలని జమాతే ఇస్లామి హింద్ నగర అధ్యక్షుడు ఎస్.ఏ.అమీర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలపై దాడుల వల్ల హిందూ, ముస్లింల మధ్య ఐక్యత దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు ఎండి.యాకూబ్, ఎండి.యూసుఫ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కల్లూరు, డిసెంబరు 31: కల్లూరు పెన్షనర్స్ సర్వీసు సొసైటీ క్రిష్ణానగర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం ఎన్నికల ఆఫీసర్లు కే.వెంకటసుబ్బయ్య, విశ్రాంత డీఈఈ బి.నారాయణరెడ్డి, రిటైర్డు జిల్లా జడ్జీ ఆధ్వర్యంలో వరకు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.నీలపురెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎం.రంగయ్య, సెక్రటరీగా కేసీ తిరుపాలయ్య ఎన్నికయ్యారు.

బియ్యం, దుప్పట్ల పంపిణీ

కర్నూలు(ఎడ్యుకేషన్), డిసెంబరు 31: సెరుడ్స్ సేవ్ చైల్డ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లెప్రసీ కాలనీకి చెందిన 50 మంది కుష్టు వ్యాధి రోగులకు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెరుడ్స్ కార్యనిర్వహణాధికారి గొర్ల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

52 మందికి ఉద్యోగాలు

కర్నూలు(ఎడ్యుకేషన్), డిసెంబరు 31: స్థానిక బృందావన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం ప్రాంగణ ఎంపిక జరిగింది. ఇందులో 52 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హైదరాబాద్ సూర్యాటెక్ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రాంగణ నియామకాలకు బీటెక్, డిప్లొమా కోర్సులలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. రాత పరీక్ష, మౌఖిక పరీక్షల అనంతరం బీటెక్ విద్యార్థులు 21 మంది డిప్లొమా విద్యార్థులు 31 మంది ఫైనల్ మెడి కల్ రౌండుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఏ.శ్రీకాంత్ గౌడు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు 2018 జనవరి మొదటి వారంలో మెడికల్ టెస్ట్‌కు హాజరు కావాల్సి ఉందన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో క్రమశిక్షణ - రామక్రిష్ణ

కర్నూలు(స్పోర్ట్స్), డిసెంబరు 31: మార్షల్ ఆర్ట్స్‌తో క్రమశిక్షణ అలవడుతుందని బొల్లెద్దుల రామకృష్ణ తెలిపారు. ఆదివారం టౌన్ మోడల్ పాఠశాల మైదానంలో తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో సాధన వల్ల మనోధైర్యం, దేహదారుఢ్యం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆనందరావు, టీ.శేఖర్ శిక్షకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



తైక్వాండో బెల్ట్‌లు అందజేస్తున్న రామకృష్ణ

'ప్రజా చైతన్యంతోనే పాలకులకు గుణపాఠం'

కర్నూలు(సీ.క్యాంప్), డిసెంబరు 31: ప్రజా చైతన్యంతోనే బాబు, మోదీలకు గుణపాఠం చెప్పడం సాధ్యమని సీపీఎం రాయలసీమ సబ్ కమిటీ కన్వీనర్ ఓబుల్, రాష్ట్ర కమిటీ సభ్యుడు షడ్రక్ విమర్శించారు. ఆదివారం స్థానిక కార్మిక, కర్షక భవన్‌లో 18వ నగర మహాసభలో వారు మాట్లాడుతూ ప్రజలపై బారాలు మోపే మోదీ, బాబు విధానాలపై ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జీఎస్‌టీ కారణంగా సామాన్యుల జీవితం చిన్నాభిన్నం అయిందన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, నగర కార్యదర్శి గౌస్ దేశాయ్ పాల్గొన్నారు.

'సొంత ఇండ్లకు కృషి చేస్తాం'

కర్నూలు(ఎడ్యుకేషన్), డిసెంబరు 31: ప్రతి భావసార కుటుంబానికి సొంత ఇల్లు మంజూరుకు కృషి జరుగుతుందని భావసార క్షత్రియ రాష్ట్ర అధ్యక్షుడు నాగేంద్రరావు తెలిపారు. ఆదివారం స్థానిక రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న అర్హులైన భావసార క్షత్రియ కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ నగర నాయకుడు మహేష్‌గౌడు, భావసార క్షత్రియ కార్పొరేషన్ సాధన సమితి అధ్యక్షుడు హెచ్‌ఆర్‌ఎన్.సాయిబాబ పాల్గొన్నారు.

ఉన్నత పదవులు అలంకరించాలి



అభినందనలు తెలుపుతున్న మనోహర్ మాణిక్యం

కర్నూలు(కార్పొరేషన్), డిసెంబరు 31: ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా గెలిచిన కేఈ ప్రభాకర్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఏఐటీయూసీ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు, ఏపీ కార్మిక సంఘం కార్యదర్శి మనోహర్ మాణిక్యం ఆకాంక్షించారు. ఆదివారం ఆయన కేఈ ప్రభాకర్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గో సంరక్షణశాల మాజీ పాలక మండలి సభ్యులు శ్రీకాంత్‌నాయుడు, న్యాయవాది అస్లాంబాషా పాల్గొన్నారు.

కర్నూలు సిటీ

రైతులను ఆదుకోండి

కర్నూలు(అగ్రికల్చర్), డిసెంబరు 31:కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని వ్యవసాయాధికారుల సంఘం జిల్లా నాయకులు శేషారెడ్డి, రమణారెడ్డి, అనిల్‌కుమార్, శేషాద్రి తదితరులు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కాల్వ శ్రీనివాసులును కోరారు. ఆదివారం వీరు మంత్రిని కలిసి బొకే అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శేషారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాధికారులకు అవసరమైన వసతులు కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

సుందరంగా పార్కులు



విశ్వేశ్వరయ్య కూడలిలో సుందరీకరణ పరిశీలిస్తున్న దృశ్యం

కర్నూలు(కార్పొరేషన్), డిసెంబరు 31: నగరంలోని పార్కులను మరింత సుందరంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అర్బన్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ (ఏపీయూజీబీ) సీఎండీ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలో అమృత పథకం కింద అభివృద్ధి చేస్తున్న పార్కులను ఆయన కమిషనర్ హరినాథ్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో పథకం కింద అభివృద్ధి పరుస్తున్న వాణిజ్య నగర్ పార్కు, వెంకటరమణ కాలనీ, రాజీవ్ గాంధీ పార్కులను ఆయన పరిశీలించారు. నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, వీనస్ కాలనీ పార్కులను, నగరంలోని సెంట్రల్ మీడియన్‌లలో ఏర్పాటు చేసిన సుందరీకరణ పనులను, విశ్వేశ్వరయ్య కూడలిలో బండరాళ్ల ఏర్పాటును పరిశీలించారు. మున్సిపల్ ఇంజనీర్ రమణమూర్తి, హెచ్‌ఓలు నాగరాజు, సుజాత కుమారి, టెక్నికల్ అధికారి గోపినాధ్ వారి వెంట ఉన్నారు.

అగ్రగామిగా నిలపండి: కేఈ

కర్నూలు(అగ్రికల్చర్), డిసెంబరు 31: కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకును రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా పాలకవర్గం అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ, ఏపీఎస్ఐడీసీ ఛైర్మన్ కేఈ ప్రభాకర్ కోరారు. ఆదివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను కేఈ ప్రభాకర్ ఆవిష్కరించారు. డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, సీఈఓ రామాంజనేయులు గొర్రెలు, మేకల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కేఈ

నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకుంటున్న విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్), డిసెంబరు 31: స్థానిక వెంకటరమణకాలనీ కేఎన్ఆర్ హైస్కూల్‌లో ఆదివారం విద్యార్థులు నూతన సంవత్సర వేడుక లు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.అశ్వక్, సీవీ రామన్ కళాశాల కరస్పాండెంట్ టి.రాఘవేంద్ర పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కర్నూలు(ఎడ్యుకేషన్)డిసెంబరు 31: నగరంలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహం వద్ద ఆదివారం ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.

15 జంటలు రాజీ

కర్నూలు డిసెంబరు 31:స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఈ వారం జరిగిన ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లో 15 జంటలు రాజీ అయ్యాయి. డీఎస్పీ వెంకటాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కౌన్సెలింగ్‌కు 23 జంటలు హాజరయ్యాయి. వీరికి కౌన్సెలింగ్ సభ్యులు పాపయ్య గుప్తా, అడ్వకేట్ ఇందుమతి, ఎస్సై చంద్ర, పీరయ్య యాదవ్‌లు, ఎస్సై మహమ్మద్ అలీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇందులో 15 జంటలు రాజీ కాగా.. 3 జంటలు కోర్టులో పరిష్కరించుకుంటామన్నాయి.

జోరుగా న్యూ ఇయర్ కేకుల విక్రయాలు



కోడుమూరు(రూరల్), డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని పట్టణంలో పలుచోట్ల కేకుల విక్రయాలను చేపట్టారు. కేక్ ధరలు సామాన్యులకు కూడా (రూ.100 నుంచి) అందుబాటులో ఉండడంతో కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపారు. కేకులు కోసి ఆనందాన్ని పంచుకున్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

సీ.బెళగల్, డిసెంబరు 31: సి.బెళగల్ మండలంలోని 12 గ్రామాల్లోని మండల ప్రజలు నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకొన్నారు. 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.



కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

ఇంటిని దోచేసింది

» టీలో మత్తు మందు కలిపి చోరీ

» ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం

కోడుమూరు: ఇల్లు అద్దెకు కావాలంటూ ఓ మహిళ రెండు రోజులు కోడుమూరులో తిరిగి ఇంటిని అద్దెకి తీసుకొంది. ఇంటి యజమాని లక్ష్మీదేవికి టీలో మత్తుమందు ఇచ్చి ఒంటిమీద ఉన్న బంగారంతో పాటు కొంత నగదును కూడా దోచుకెళ్లింది. కోడుమూరులో జరిగిన ఈ సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది.

ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండపేటలో వృద్ధ దంపతులు చంద్రయ్య, లక్ష్మీదేవి నివాసముంటున్నారు. చంద్రయ్య ఊరురా తిరిగి బట్టల వ్యాపారం చేస్తుండగా ఆయన భార్య లక్ష్మీదేవి ఇంటిపట్టునే ఉంటోంది. వారికి రెండు ఇళ్లు ఉన్నాయి. ఒక ఇంటిలో ఆ దంపతులు నివాసం ఉండగా, మరో ఇంటిని అద్దెకు ఇస్తుంటారు. డిసెంబర్ 28న ఇల్లు అద్దెకు కావాలని ఒక మహిళ ఇంటి యజమాని లక్ష్మీదేవిని సంప్రదించింది. తనది దేవనకొండ అని, తన భర్త బట్టల వ్యాపారం చేస్తాడని ఇంటి అద్దె రూ.3 వేలు ఇస్తానని నమ్మబలికింది. అదే రోజు సాయంత్రం ఇంటికి అడ్వాన్సుగా రూ.100 చెల్లించి ఇంట్లో పాలు పొంగించింది. తన భర్త సామాన్లు తీసుకొని ఉదయం వస్తాడని, అంతవరకు తనకు తోడుగా రాత్రి ఇక్కడే నిద్రపోవాలని ఇంటి యజమాని లక్ష్మీదేవిని కోరింది. ఆమె మాటలను నమ్మి ఆ రాత్రి అద్దెకు ఇచ్చిన ఇంట్లోనే ఇంటి యజమాని నిద్రపోయింది. 29న ఉదయం వృద్ధురాలు నిద్రలేచి పక్కనే ఉన్న తన సొంతింటిలోకి వెళ్లింది. ఈలోగా లక్ష్మీదేవి భర్త చంద్రయ్య వ్యాపార నిమిత్తం బయటికి వెళ్లాడు. ఇదే అదనుగా అద్దెకు దిగిన మహిళ లక్ష్మీదేవికి టీ తెచ్చిఇచ్చింది. టీ తాగిన లక్ష్మీదేవి స్పృహ కోల్పోయింది. వెంటనే వృద్ధురాలి ఒంటిమీద ఉన్న 2 తులాల బంగారు కమ్మలు, తాళిపుస్తెలు, 20 తులాల కాళ్ల పట్టీలు, కడియాలు దోచుకెళ్లింది.

48 గంటల తరువాత కళ్లు తెరిచిన లక్ష్మీదేవి

లక్ష్మీదేవి ఇంట్లో స్పృహ కోల్పోయి ఉండటాన్ని చూసి ఇరుగుపొరుగు వాళ్లు మరో వీధిలో నివాసం ఉంటున్న ఆమె కుమారుడు గోవిందుకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం హుటాహుటిన పెంచికలపాడు సమీపంలో ఉన్న విశ్వభారతి ఆసుపత్రికి తరలించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి

అక్కడి డాక్టర్లు వైద్యం అందించిన 48 గంటల తరువాత లక్ష్మీదేవి కళ్లు తెరిచింది. జరిగిన విషయాన్ని ఆదివారం ఇంటి సభ్యులకు వివరించింది. దీంతో బాధితురాలి కుమారుడు గోవిందు కోడుమూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మహేష్‌కుమార్, ఎస్ఐ, కోడుమూరు

అపరిచితులు వచ్చినప్పుడు వారి పూర్తి వివరాలు తెలుసుకొన్న తరువాతనే ఇంటిని అద్దెకు ఇవ్వాలి. వీధుల్లో అనుమానంగా ఎవరైనా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి. కొత్త వ్యక్తులను నమ్మి వెంటనే ఇళ్లు అద్దెలకు ఇవ్వకూడదు. లక్ష్మీదేవిని మోసగించిన సదరు మహిళను రోడ్లలో అమర్చిన సీసీ ఫుటేజిలో గుర్తించి కేసు నమోదు చేస్తాం.

విద్యార్థిని అదృశ్యం.. కేసు నమోదు

గూడూరు, డిసెంబరు 31: గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన విద్యార్థిని ఉమామహేశ్వరి (19) అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కోడుమూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన ఉమామహేశ్వరి గూడూరు పట్టణంలోని సాయి వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ సెకండియర్ చదువుతుంది. ప్రతి రోజు పులకుర్తి నుండి కర్నూలుకు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కి గూడూరులోని సాయి వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు వెళ్లి తిరిగి సాయంత్రం పులకుర్తి గ్రామంలోని ఇంటికి వచ్చేది. అలా డిసెంబర్ 30న గూడూరులోని కళాశాలకు వెళ్తున్నానని చెప్పి సాయంత్రం తిరిగి చేరుకోలేదు. అనుమానం వచ్చిన తల్లిదండ్రులు గూడూరు పరిసర ప్రాంతాలు, కళాశాల మొత్తం వెతికినా విద్యార్థిని ఆచూకీ లభ్యం కాలేదు. కళాశాల యజమాన్యాన్ని అడగడంతో ఉమామహేశ్వరి కళాశాలకు రాలేదని చెప్పారు. విద్యార్థిని తల్లిదండ్రులు రామచంద్ర, సంజావతమ్మ తమ కూతురు కనిపించడం లేదని గూడూరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు.



ఉమామహేశ్వరి

రేపటి నుంచి జన్మభూమి

కోడుమూరు(రూరల్), డిసెంబరు 31: మండలంలో 5వ విడత జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆదయ్య తెలిపారు. కార్యక్రమంలో మొదటి రోజు అనుగొండ గ్రామంలో ఎర్రదొడ్డి పంచాయతీలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 3వ తేదీ అమడగుంట్ల, వెంకటగిరి గ్రామాల్లో, 4వ తేదీ లద్దగిరి గ్రామ పంచాయితీల్లో, 5న గోరంట్ల, 6న క్రిష్ణాపురం, ముడుమలగుర్తి, 8న ప్యాలకుర్తి, 9న కల్లపరి, వర్కూరు, 10న పులకుర్తి, 11న కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.


2న పూడిచెర్లలో బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు, డిసెంబరు 31: మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో వెలసిని సకల జనుల మాత మహోత్సవాల సందర్భంగా ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో 2న తెలుగు రాష్ట్రాల రాష్ట్ర స్థాయి పాలబండ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. విజేతలకు బహుమతులు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

నందికొట్కూరు

జన్మభూమి కార్యక్రమానికి తరలిరండి: ఎంపీపీ

పగిడ్యాల, డిసెంబరు 31: మండలంలో మంగళవారం నుంచి 11వతేదీ వరకు నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు ప్రజలు అధికసంఖ్యలో హాజరుకావాలని ఎంపీపీ పుల్యాల దివ్య, మాజీ జడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



అందని ఉపకార వేతనాలు

ఇబ్బందుల్లో విద్యార్థులు

పగిడ్యాల, డిసెంబరు 31: పొదుపు గ్రూపులలో సభ్యులుగా ఉంటూ చంద్రన్న బీమా, అభయహస్తం పథకాలను సద్వినియోగం చేసుకుంటున్న మహిళల పిల్లలకు ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. పొదుపు మహిళల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో 9,10, ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఏడాదికి రూ. 1200 అందజేసేందుకు ప్రభుత్వం పూనుకుంది. అయితే ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమై నెలలు గడిచిపోతున్నా ఉపకార వేతనాలు అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సుమారు 1196మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇంతవరకు విద్యార్థులకు ఉపకార వేతనాలను విడుదల చేయకపోవడంపై ఆందోళనకు గురవుతున్నారు. గత ఏడాది 753మంది విద్యార్థులకు రూ. 9లక్షలు సెప్టెంబరు నెలలో పంపిణీ చేసినట్లు వెలుగు అధికారులు తెలిపారు. ప్రతి ఏటా పాఠశాలలు ప్రారంభమైన అనంతరం ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఉపకార వేతనాలను అధికారులు అందజేసేవారని విద్యార్థులు చెబుతున్నా రు. పాఠశాలలు తెరిచి ఏడు నెలలు కావస్తున్నా ఉపకారవేతనాలు నేటికీ అందకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఉపకార వేతనాల మంజూరులో జాప్యం కావడంతో తల్లిదండ్రులు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, సామగ్రి కొనుగోలు కోసం అప్పు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం గ్రామాల్లో కూలీపనులకు వెళ్లేందుకు పనులు లేకపోవడంతో విద్యార్థుల చదువులు మధ్యలోనే నిలిచపోయే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై వెలుగు సీసీ ముజుబుర్‌ను వివరణ అడగగా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, నిధులు మంజూరైన వెంటనే వారి ఖాతాలో జమచేస్తామన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేయాలని కోరుతున్నారు.

ఉపాకార వేతనాల కోసం ఎదురుచూడాల్సివ వస్తోంది

పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల పిల్లలకు ఉపకార వేతనాలు మంజూరుకాకపోవడంతో ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఉపకార వేతనాలు సకాలంలో మంజూరైతే పాఠ్యపుస్తకాలు, ఇతర సామగ్రిని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉండేది. ఉపకార వేతనాల మంజూరులో జాప్యం చోటు చేసుకోవడంతో తల్లిందడ్రులపై అర్థికభారం పడుతుంది.




- ఉదయకిరణ్, విద్యార్థి

ఉపకార వేతనాలు అందేలా చూడాలి

విద్యార్థులకు ఉపకార వేతనాలు సకాలంలో అందేలా అధికారులు చూడాలి. వేతనాల చెల్లింపులో అలస్యం కావడంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. అధికారులు చర్యలు తీసుకుని సకాలంలో అందేలా చూడాల్సిన అవసరం ఎంతైన ఉంది.



- ప్రశాంత్, విద్యార్థి




మోసం చేసింది ఎవరో ప్రజలకు తెలుసు

మాజీ ఎమ్మెల్యే లబ్బిపై టీడీపీ నాయకుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

జూపాడుబంగ్లా, డిసెంబరు 31: తెలుగుదేశం పార్టీని, కార్యకర్తలను మోసం చేసింది ఎవరో ప్రజలకు తెలుసని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసులు మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జూపాడుబంగ్లాలో ఆదివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో జగన్, విజయమ్మతో కుమ్మక్కై పార్టీని, కార్యకర్తలను నాశనం చేసిన నువ్వా విమర్శించేదని మండిపడ్డారు. ఎన్నికల్లో కార్యకర్తలు సొంతంగా డబ్బులు ఖర్చు చేసి పనిచేశారని, వారికి తిరిగి డబ్బులు ఇస్తానని ఇవ్వకుండా లబ్బి మోసం చేశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గిరీశ్వరరెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, సర్పంచు నడిపిసోమన్న, నాయకులు క్రిష్ణయ్యయాదవ్, ఉశేనయ్యగౌడు, వేణుగోపాల్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



'జన్మభూమి-మాఊరు జయప్రదం చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి

పగిడ్యాలలో..

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి- మాఊరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల నోడల్ అధికారి వీరారెడ్డి అధికారులకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పుల్యాల దివ్య అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో ఆదివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కమిటీ ఆధ్యర్యంలో ఉదయం 10గంటల నుంచి 2గంటల వరకు గ్రామసభలను నిర్వహించాలని, 2.30 నుంచి 5గంటల వరకు గ్రామాలలో కేటాయించిన అధికారులు అక్కడే ఉండి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఐఏఎస్ అధికారిని నియమించామన్నారు. ప్రతి రోజు గ్రామ పంచాయతీ వద్ద టీవీలను ఏర్పాటు చేసి సీఎం సందేశాన్ని ప్రజలకు వినిపించడంతోపాటు ప్రభుత్వ పథకాల యొక్క ఆవశ్యకతను వివరించాలన్నారు. అధికారులు పూర్తి నివేదికలను సిద్ధం చేసుకుని ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీటీసీలు, సర్పంచులు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా, డిసెంబరు 31: మండలంలో మంగళవారం నుంచి నిర్వహించే జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులతో సమావేశం నిర్వహించారు. జన్మభూమిలో కొత్తరేషన్ కార్డులు, ఇంటి పట్టాలు, చంద్రన్న బీమా కార్డులు, పింఛన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి మండలంలోని అధికారులందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణయ్య, తహసీల్దార్ జాకీర్‌హుసేన్, ఎంఈవో శ్రీనివాసులు, జడ్పీటీసీ రాయపురంగారెడ్డి, ఎంపీటీసీ నాగిరెడ్డి, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



నేడు ఇస్కాలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

పాములపాడు, డిసెంబరు 31 : మండలంలోని ఇస్కాల గ్రామంలో సీఎస్ఐ సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ.20016, రెండో బహుమతి రూ.12016, మూడో బహుమతి రూ.6016, నాల్గో బహుమతి రూ.3016, పదో బహుమతి రూ.2016 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9000875 942, 9963388191 సంప్రదించాలన్నారు.

న్యూ ఇయర్ సందడి

- కిటకిటలాడిన దుకాణాలు
- భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

ఆత్మకూరు, డిసెంబరు 31: పట్టణంలో ఆదివారం న్యూఇయర్ వేడుకలు సందడిగా జరిగాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు కేకులను ప్రజలు భారీ సంఖ్యలో కొనుగోలు చేశారు. దీంతో కేకుల దుకాణాలు ప్రజల రద్దీతో కిటకటలాడాయి. అదేవిధంగా హోటళ్లు కూడా ప్రజలతో కిక్కిరిశాయి. డిసెంబర్ 31న వేడుకలను పురస్కరించుకుని మిఠాయి దుకాణాలు, హోటళ్లు నూతన ఆఫర్లతో జనాన్ని ఆకర్షించారు. పోటీపడుతూ వ్యాపారాలు చేపట్టారు. ఫ్లవర్‌బుకేలు, పూల దండల వ్యాపారం జోరందుకుంది. సోమవారం న్యూఇయర్ వేడుకల్లో శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా ఫ్లవర్‌బుకేలను జనం కొనుగోలు చేశారు. డిసెంబర్ 31వ అర్ధరాత్రి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మద్యం సేవించి బైకుల్లో తిరిగే యువతపై పోలీసులు ప్రత్యేక నిఘా వుంచారు. కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై పోలీసులు సంచరిస్తూ.. బందోబస్తు చేపట్టారు. అంతేకాకుండా ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా ను కట్టుదిట్టం చేశారు. హోటళ్లలో మద్యపానానికి అనుమతులు ఇవ్వరాదని ఆదేశాలు జారీ చేశారు.

న్యూఇయర్ వేడుకలకు దూరం

ఈ ఏడాది నూతన సంవత్సర వేడుకలకు కొందరు దూరంగా ఉన్నారు. ఇప్పటికే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వహిందూపరిషత్, భజరంగదళ్ వంటి సంఘాలు జనవరి 1న నూతన వేడుకలను బహిష్కరించాయి. సంప్రదాయాల ప్రకారం ఉగాది పర్వదినాన నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ప్రచారం నిర్వహించడంతో ఈ ఏడాది కొం దరు డిసెంబర్ 31 అర్ధ రాత్రి జరిగే న్యూఇయర్ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు తెలుస్తోంది.



షాపుల్లో నోరూరించే కేకులు



బేకరి షాపుల్లో ఆఫర్ల సందడి

న్యూఇయర్ వేడుకలకు హాజరు కానున్న ఎమ్మెల్యే బుడ్డా

1న సోమవారం జరిగే నూతన సంవత్సర వేడుకలకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హాజరుకానున్నట్లు టీడీపీ పట్టణాధ్యక్షుడు వరాల మాలిక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ న్యూఇయర్ వేడుకల్లో భాగంగా సోమవారం టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బుడ్డా కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొనునన్నట్లు వెల్లడించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



వ్యాపారాలు బాగానే ఉన్నాయి



ఈ ఏడాది వ్యాపారాలు బాగా ఉన్నాయి. 2వేల కిలోల కేక్‌ల విక్రయాలు జరుగుతాయని ముందస్తు ప్రణాళికతో వున్నాము. పైగా స్వీట్స్ కొనుగోలు చేసే వారికి కూల్‌డ్రింక్స్‌ను ఉచితంగా ఇవ్వడం వంటి ఆఫర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోంది.

- శేషఫణి, ఆర్‌కే స్వీట్స్ వ్యాపారి



జోరందుకుంటున్న పూలవ్యాపారం

సంతోషంగా జరుపుకుంటున్నాం



ఈ ఏడాది న్యూఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకొంటున్నాము. డిసెంబరు 31న న్యూఇయర్ ప్రారంభమైన వెంటనే స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేసి వేడుకను సంబరంగా జరుపుకొంటున్నాము. జనవరి 1న కూడా న్యూఇయర్ వేడుకలు నిర్వహిస్తాం.

-జునైద్, ఆత్మకూరు



వీబీఆర్‌లో 10.70టీఎంసీల నీటి మట్టం

వెలుగోడు: వెలుగోడు బ్యాలెన్సింగ్ జలాశయంలో 10.70 టీఎంసీలకు నీటినిల్వలు చేరుకున్నాయి. జలాశయం పూర్తి నీటినిల్వ సామర్థ్యం 16.95టీఎంసీలు ఉండగా జలాశయంలోకి ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది. కాగా జలాశయం నుంచి చెన్నై ప్రధాన కాల్వకు 1600 క్యూసెక్కులు, వన్ ఆర్‌తూమ్ కాల్వకు 20క్యూసెక్కులు, వన్ ఎల్ తూమ్ కాల్వకు 15 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న తెలుగుగంగ డీఈ రఘురామిరెడ్డి ఆదివారం తెలిపారు. అయితే జలాశయంలో వారం రోజుల వ్యవధిలో 1.40టీఎంసీల నీటినిల్వలు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు.

కొత్తూరులో ఎమ్మెల్సీ గంగుల పూజలు



ఎమ్మెల్సీ గంగులను సత్కరిస్తున్న అర్చకులు

పాణ్యం, డిసెంబరు 31: మండలంలోని కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నారాయణస్వామి, సురేష్‌శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి న్యాయమూర్తి పూజలు

కొత్తూరులో ఆదివారం స్వామివారికి విశాఖ జిల్లా అనకాపల్లి 10వ జిల్లా అదనపు జడ్జి బీవీ నాగేంద్రరావు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.



అనకాపల్లి జిల్లా జడ్జిని సత్కరిస్తున్న అర్చకులు

భక్తి శ్రద్ధలతో వాసవీ వ్రతం



వాసవీ వ్రతం చేస్తున్న అర్చకులు

నంద్యాల (కల్చరల్), డిసెంబరు 31: నంద్యాల పట్టణంలో కర్నాటి ఓంకార లక్ష్మీ నరసమ్మ గార్ల వాసవీ కల్యాణ మండపంలో ఆదివారం వాసవీ దీక్షాధారులచే వాసవీ మాత వ్రతాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ దీక్షామాలాధారణలు, బింగుమళ్ల సీతారామయ్య, కొప్పెర్ల సంపత్‌కుమార్, రమేష్ బాబు, రాఘవేంద్ర, సముద్రాల నాగరాజు, భక్తులు పాల్గొన్నారు. జనవరి 5వ తేదీన శుక్రవారం వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మహాపుష్పయాగం నిర్వహిస్తున్నట్లు వాసవీ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

ఎకో టూరిజం కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ



బైర్లూటి ఎకోటూరిజంలో ఎస్పీ



జంగిల్ సఫారీలో పాల్గొన్న ఎస్పీ

ఆత్మకూరు, డిసెంబరు 30: నల్లమల అటవీ ప్రాంతంలోని బైర్లూటిలో ఏర్పాటు చేసిన ఎకో టూరిజం కేంద్రాన్ని ఆదివారం ఎస్పీ గోపినాథ్‌జెట్టి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా టూరిజం కేంద్రంలో నల్లమల ప్రకృతి అందాల నడుమ తీర్చిదిద్దిన కాటేజీలు, ఇతర సుందరమైన దృశ్యాలను ఆయన వీక్షించారు. అనంతరం నల్లమల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీకి ప్రత్యేక వాహనంలో వెళ్లారు. దారివెంట వన్యప్రాణులను, వివిధ రకాల వృక్ష జాతులను తిలకరించారు. అంతేకాకుండా నాగలూటి వీరభద్రాలయాన్ని సందర్శించి అక్కడి ప్రకృతి రమణీయతకు ముగ్ధులయ్యారు. అలాగే నల్లమలలో సంచరించే పక్షిజాతుల గురించి బర్డ్‌వాచర్ రాజేష్ ఎస్పీకి వివరించారు. ఈయన వెంట ఆత్మకూరు సీఐ కృష్ణయ్య, ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఉన్నారు.

పత్తికొండ

రేపటి నుంచి సుంకులమ్మ దేవర

మద్దికెర, డిసెంబరు 31: మండలంలోని ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో శనివారం నుంచి 4వతేదీ వరకు సుంకులమ్మ గ్రామదేవర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. 2న మంగళవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. 3న ఆయా దేవాలయాల వద్ద అమ్మవారికి చలువ కుండలతో నైవేద్యం సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఇదే రోజున అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 4వతేదీ ఆయా దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందిస్తారన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దేవనకొండ, డిసెంబరు 31: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి సమయంలో యువతల కేరింతలతో కేకలను కట్‌చేసి 2017 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ గంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

మద్దికెరలో..

మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో నూతన సంవత్సరంకు స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం ఆయా ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు కేక్‌ను కట్‌చేశారు.

వృద్ధాశ్రమానికి గీజర్ అందజేత

పత్తికొండ, డిసెంబరు 31: పత్తికొండ పట్టణంలోని వృద్ధాశ్రమానికి చెన్నైలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తున్న చైతన్య అనే యువకుడు గీజర్‌ను విరాళంగా అందించారు. ప్రస్తుతం శీతాకాలం అధికంగా ఉండడంతో వృద్ధులు స్నానానికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు తమ నాయనమ్మ రంగమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళం అందించినట్లు యువకుడు తెలిపాడు. తుగ్గలి మండలం అమినాబాద్ తన స్వగ్రామం అని, తండ్రి సుధాకర్, చిన్నాన్న సురేష్ సామాజిక సేవే ఆదర్శంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చైతన్య చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పత్తికొండటౌన్, డిసెంబరు 31: ఎస్టీయూ, యూటీఎఫ్ 2018 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం పత్తికొండలో వేర్వేరుగా నిర్వహించారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మద్దికెర ఎంఈవో రంగస్వామి, నాయకులు ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. స్థానిక శాంతిటాలెంట్ హైస్కూల్ ఆవరణలో ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎన్జీవో సంఘం మాజీ నాయకులు టీఎండీ హుస్సేన్, ఎస్టీయు రాష్ట్ర నాయకులు సత్యనారాయణలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యల సాధనకై 2018 సంవత్సరమంతా పోరాటాలు సాగిస్తామన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో యూటీఎఫ్ నాయకులు యోహాన్‌సువా, వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సోజీ, ఎస్టీయూ నాయకులు సుంకన్న, రాజునాయక్, గౌస్, రామ్మోహన్‌రెడ్డి, హుల్లెన్న, పెద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామికి నిప్పు

తుగ్గలి, డిసెంబరు 31: పశువుల మేత కోసం తన సొంత స్థలంలో వేసుకున్న వేరుశనగ వాముకు నిప్పు అంటుకోవడంతో కొద్దిమేర కాలడంతో రైతుకు నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని గిరిగెట్లకు చెందిన బద్దన్న అనే రైతు వామిదొడ్డిలో వేసుకున్న పశువు మేతకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు.

ముస్లిం సంక్షేమానికి టీడీపీ పెద్దపీట: శ్యాంబాబు

పత్తికొండటౌన్, డిసెంబరు 31 : ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక కర్నూలు రోడ్డులో షాదీఖాన్ కమిటీ చైర్మన్ నూర్‌బాషా ఆధ్వర్యంలో కొత్తగా వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ఖురాన్ పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఈ శ్యాంబాబు ముస్లిం మతపెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణంలో ఉన్న ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మతపెద్దలు వివరించారు. కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లిం పేదల పెళ్లిళ్లకు దుల్హన్ పథకం కింద రూ.50 వేలు అందజేస్తోందని తెలిపారు. పేద ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణసౌకర్యాలను అందించడమే కాక విద్యార్థుల ఉన్నత చదువుల కోసం కోట్లాది రూపాయలను కేటాయిస్తోందన్నారు. ముస్లిం సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. పత్తికొండ పట్టణంలో ముస్లింలు ఏ సమస్యలు ఉన్నా వాటిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ విక్రమ్‌సింహ, కనిసవే తన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్, టీడీపీ ఎస్సీ జిల్లా అధ్యక్షుడు తిరుపాలు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి నరసింహయ్యచౌదరి, మండల ప్రధానకార్యదర్శి సురేంద్ర, దస్తగిరి రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ఖురాన్ పఠనంలో కేఈ శ్యాంబాబు

పత్తికొండ, డిసెంబరు 31: జిల్లా గౌడ్ సంఘం క్యాలెండర్‌ను టీడీపీ నియోజకవర్గ ఇఛాన్‌చార్జి కేఈ శ్యాంబాబు ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక కార్యాలయంలో గౌడ్ సంఘం నాయకులు నాగేషన్నగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ్‌సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఉద్యమాలు సాగిద్దాం'

పత్తికొండటౌన్, డిసెంబరు 31: పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు సాగిద్దామని సీపీఐ నాయకులు భీమలింగప్ప కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం సీఆర్ భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన పాలక ప్రభుత్వాలకు చరమగీతం పాడాలన్నారు. ఈనెల 5న పత్తికొండలో జరిగే సీపీఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరారు. సీపీఐ మండల కార్యదర్శి కారన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు గురుదాసు, నబీరసూల్, సురేంద్ర, రాజాసాహెబ్, హనుమప్ప, కృష్ణ, సుధాకర్, కారుమంచి, ఈరన్న, వెంకటేశ్వర్లు, అనుమేష్ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి: సీఐ

దేవనకొండ, డిసెంబరు 31: గ్రామాల్లో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ సీఐ విక్రమ్‌సింహ, ఎస్ఐ గంగయ్యయాదవ్ సూచించారు. పి.కోటకొండ గ్రామంలో దండోరాను వేయించి గ్రామస్థులతో మాట్లాడారు. ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. చిన్నచిన్న విషయాలకు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలని వారు సూచించారు. గ్రామాల్లో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వ్యక్తుల సమాచారాన్ని తెలపాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అల్లర్లకు ప్రోత్సహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ

రేపటి నుంచి జన్మభూమి మా ఊరు

మద్దికెర, డిసెంబరు 31: జన్మభూమి మా ఊరు కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి 9వతేదీ వరకు జరుగుతుందని ఎంపీడీవో సుధాకర్‌రాజు, తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జనవరి 2వతేదీ పెరవలి, 3న బసినేపల్లి, 4న బురుజుల, 5న హంప, 6న యడవలి, 8న ఎం.అగ్రహారం, 9న మద్దికెర గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలకు దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు.

దేవనకొండలో..

మంగళవారం నుంచి 11వతేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించే జన్మభూమి, మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గ్రామ ప్రత్యేకాధికారులు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సందేశాన్ని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ హాజీమాలాంగ్‌బాబా, సర్పంచులు, ఎంపీటీసీలు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

జన్మభూమి కార్యక్రమానికి అధికారులందరూ హాజరు కావాలని ఇన్‌చార్జి ఎంపీడీవో అమృతరాజ్ కోరారు. ఆదివారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో జనవరి 2వతేదీ నిర్వహించే జన్మభూమి కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి చాలా శాఖల అధికారులు హాజరు కాలేదు. సమావేశానికి సంబంధించిన సమాచారం ఇచ్చారా లేక అధికారుల నిర్లక్ష్యంతో సమావేశానికి హాజరు కాలేదా అన్న ప్రశ్న అధికారులలో చర్చనీయాంశం అయింది. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబుజాన్, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.




'మాదిగల హక్కుల సాధనే లక్ష్యం'

పత్తికొండ, డిసెంబరు 31: మాదిగల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాత్రి సుబ్బయ్య అన్నారు. ఆదివారం పత్తికొండలో ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు సాధనకు పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో కార్యాలయాలను ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి భానుప్రకాష్, జిల్లా అధ్యక్షుడు రవి, రాష్ట్ర కార్యదర్శి కాశీ విశ్వనాథ్, ఈరన్న, నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, లీగల్ అడ్వైజర్ శ్యామసన్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాత్రి సుబ్బయ్య



రేపటి నుంచి సుంకులమ్మ దేవర

మద్దికెర, డిసెంబరు 31: మండలంలోని ఎం.అగ్రహారం, పెరవలి గ్రామాల్లో శనివారం నుంచి 4వతేదీ వరకు సుంకులమ్మ గ్రామదేవర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు. 2న మంగళవారం అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. 3న ఆయా దేవాలయాల వద్ద అమ్మవారికి చలువ కుండలతో నైవేద్యం సమర్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఇదే రోజున అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 4వతేదీ ఆయా దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందిస్తారన్నారు.

ముస్లిం సంక్షేమానికి టీడీపీ పెద్దపీట: శ్యాంబాబు

పత్తికొండటౌన్, డిసెంబరు 31 : ముస్లిం, మైనార్టీల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాంబాబు అన్నారు. ఆదివారం స్థానిక కర్నూలు రోడ్డులో షాదీఖాన్ కమిటీ చైర్మన్ నూర్‌బాషా ఆధ్వర్యంలో కొత్తగా వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ఖురాన్ పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేఈ శ్యాంబాబు ముస్లిం మతపెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణంలో ఉన్న ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మతపెద్దలు వివరించారు. కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ముస్లిం పేదల పెళ్లి ళ్లకు దుల్హన్ పథకం కింద రూ.50 వేలు అందజేస్తోందని తెలిపారు. పేద ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేందుకు రుణసౌకర్యాలను అందించడమే కాక విద్యార్థుల ఉన్నత చదువుల కోసం కోట్లాది రూపాయలను కేటాయిస్తోందన్నారు. ముస్లిం సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. పత్తికొండ పట్టణంలో ముస్లింలు ఏ సమస్యలు ఉన్నా వాటిని తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐ విక్రమ్‌సింహ, కనీసవేతన బోర్డు డైరెక్టర్ అశోక్‌కుమార్, టీడీపీ ఎస్సీ జిల్లా అధ్యక్షుడు తిరుపాలు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి నరసింహయ్యచౌదరి, మండల ప్రధానకార్యదర్శి సురేంద్ర, దస్తగిరి రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



ఖురాన్ పఠనంలో కేఈ శ్యాంబాబు

పత్తికొండ, డిసెంబరు 31: జిల్లా గౌడ్ సంఘం క్యాలెండర్‌ను టీడీపీ నియోజకవర్గ ఇజాఏచార్జి కేఈ శ్యాంబాబు ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక కార్యాలయంలో గౌడ్ సంఘం నాయకులు నాగేశ్వన్నగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ్‌సంఘం నాయకులు పాల్గొన్నారు.

'ఉద్యమాలు సాగిద్దాం'

పత్తికొండటౌన్, డిసెంబరు 31: పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరు సాగిద్దామని సీపీఐ నాయకులు భీమలింగప్ప కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం సీఆర్ భవనంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన పాలక ప్రభుత్వాలకు చరమగీతం పాడాలన్నారు. ఈనెల 5న పత్తికొండలో జరిగే సీపీఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరారు. సీపీఐ మండల కార్యదర్శి కారన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు గురుదాసు, నబీరసూల్, సురేంద్ర, రాజాసాహెబ్, హనుమప్ప, కృష్ణ, సుధాకర్, కారుమంచి, ఈరన్న, వెంకటేశ్వర్లు, అనుమేష్ పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

దేవనకొండ, డిసెంబరు 31: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అర్ధరాత్రి సమయంలో యువతల కేరింతలతో కేకలను కట్‌చేసి 2017 సంవత్సరానికి వీడ్కోలు తెలుపుతూ 2018 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్‌ఐ గంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

మద్దికెరలో..

మండలంలోని మద్దికెర, పెరవలి, ఎం.అగ్రహారం తదితర గ్రామాల్లో నూతన సంవత్సరంకు స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం ఆయా ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు కేక్‌ను కట్‌చేశారు.

వృద్ధాశ్రమానికి గీజర్ అందజేత

పత్తికొండ, డిసెంబరు 31: పత్తికొండ పట్టణంలోని వృద్ధాశ్రమానికి చెన్నైలో సాఫ్ట్‌వేర్‌గా పనిచేస్తున్న చైతన్య అనే యువకుడు గీజర్‌ను విరాళంగా అందించారు. ప్రస్తుతం శీతాకాలం అధికంగా ఉండడంతో వృద్ధులు స్నానానికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు తమ నాయనమ్మ రంగమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళం అందించినట్లు యువకుడు తెలిపాడు. తుగ్గలి మండలం అమీనాబాద్ తన స్వగ్రామం అని, తండ్రి సుధాకర్, చిన్నాన్న సురేష్‌ల సామాజిక సేవే ఆదర్శంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చైతన్య చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పత్తికొండటౌన్, డిసెంబరు 31: ఎస్టీయూ, యూటీఎఫ్ 2018 క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం పత్తికొండలో వేర్వేరుగా నిర్వహించారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో మద్దికెర ఎంఈవో రంగస్వామి, నాయకులు ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. స్థానిక శాంతిటాలెంట్ హైస్కూల్ ఆవరణలో ఎస్టీయూ క్యాలెండర్‌ను ఎన్టీవో సంఘం మాజీ నాయకులు టీఎండీ హుస్సేన్, ఎస్టీయు రాష్ట్ర నాయకులు సత్యనారాయణలు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న విద్యారంగ, ఉపాధ్యాయ రంగ సమస్యల సాధనకై 2018 సంవత్సరమంతా పోరాటాలు సాగిస్తామన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో యూటీఎఫ్ నాయకులు యోహోసువా, వెంకటేశ్వర్‌రెడ్డి, నర్సోజీ, ఎస్టీయూ నాయకులు సుంకన్న, రాజునాయక్, గౌస్, రామ్మోహన్‌రెడ్డి, హుల్లెన్న, పెద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామికి నిప్పు

తుగ్గలి, డిసెంబరు 31: పశువుల మేత కోసం తన సొంత స్థలంలో వేసుకున్న వేరుశనగ వాముకు నిప్పు అంటుకోవడంతో కొద్దిమేర కాలడంతో రైతుకు నష్టం వాటిల్లింది. మండల పరిధిలోని గిరిగెట్లకు చెందిన బద్దన్న అనే రైతు వామిదొడ్డిలో వేసుకున్న పశువు మేతకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించారు.

దేవనకొండ, డిసెంబరు 31: గ్రామాల్లో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ సీఐ విక్రమ్‌సింహ, ఎస్‌ఐ గంగయ్యయాదవ్ సూచించారు. పి.కోటకొండ గ్రామంలో దండోరాను వేయించి గ్రామస్తులతో మాట్లాడారు. ఇటీవల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ ఉంటే తక్షణమే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. చిన్నచిన్న విషయాలకు,

అప్రమత్తంగా ఉండాలి: సీఐ

ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవించాలని వారు సూచించారు. గ్రామాల్లో ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వ్యక్తుల సమాచారాన్ని తెలపాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. అల్లర్లకు ప్రోత్సహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ

రేపటి నుంచి జన్మభూమి మా ఊరు

మద్దికెర, డిసెంబరు 31: జన్మభూమి మా ఊరు కార్యక్రమం జనవరి 2వ తేదీ నుంచి 9వతేదీ వరకు జరుగుతుందని ఎంపీడీవో సుధాకర్‌రాజు, తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జనవరి 2వతేదీ పెరవలి, 3న బసినేపల్లి, 4న బురుజుల, 5న హంప, 6న యడవలి, 8న ఎం.అగ్రహారం, 9న మద్దికెర గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలకు దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు.

దేవనకొండలో..

మంగళవారం నుంచి 11వతేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించే జన్మభూమి, మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషా అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో గ్రామ ప్రత్యేకాధికారులు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సందేశాన్ని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ హాజీమాలాంగ్‌బాబా, సర్పంచులు, ఎంపీటీసీలు, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తుగ్గలిలో..

జన్మభూమి కార్యక్రమానికి అధికారులందరూ హాజరు కావాలని ఇన్‌చార్జి ఎంపీడీవో అమృతరాజ్ కోరారు. ఆదివారం తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో జనవరి 2వతేదీ నిర్వహించే జన్మభూమి కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి చాలా శాఖల అధికారులు హాజరు కాలేదు. సమావేశానికి సంబంధించిన సమాచారం ఇచ్చారా లేక అధికారుల నిర్లక్ష్యంతో సమావేశానికి హాజరు కాలేదా అన్న ప్రశ్న అధికారులలో చర్చనీయాంశం అయింది. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబుజాన్, పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

'వెంగళరెడ్డి సేవలు మరువలేనివి'



నివాళి అర్పిస్తున్న నాయకులు

మద్దికెర, డిసెంబరు 31: స్వర్గీయ బుడ్డావెంగళరెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్‌చౌదరి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మద్దికెర గ్రంథాలయంలో బుడ్డావెంగళరెడ్డి 115వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలో కరువు వచ్చినప్పుడు బుడ్డావెంగళరెడ్డి మూడేళ్లపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని గుర్తు చేశారు. అడిగిన వారందరికి దానధర్మాలు చేసి దానకరుణుడుగా పేరుపొందారన్నారు. బ్రిటీష్ హయాంలో బుడ్డావెంగళరెడ్డి సేవలు చూసి బ్రిటీష్ ప్రభుత్వం 20తులాల బంగారు కడియాన్ని బహుమతిగా అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ నరసింహారెడ్డి, మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాసులు, రజకసంఘం నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'మాదిగల హక్కుల సాధనే లక్ష్యం'

పత్తికొండ, డిసెంబరు 31: మాదిగల హక్కుల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సాత్రి సుబ్బయ్య అన్నారు. ఆదివారం పత్తికొండలో ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ బిల్లు సాధనకు పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో కార్యాలయాలను ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి భానుప్రకాష్, జిల్లా అధ్యక్షుడు రవి, రాష్ట్ర కార్యదర్శి కాశీ విశ్వనాథ్, ఈరన్న, నియోజకవర్గ అధ్యక్షుడు రమేష్, లీగల్ అడ్వైజర్ శ్యామసన్, ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాత్రి సుబ్బయ్య

ఎకో టూరిజం కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ

ఆత్మకూరు, డిసెంబరు 30: నల్లమల అటవీ ప్రాంతంలోని బైర్లూటిలో ఏర్పాటు చేసిన ఎకో టూరిజం కేంద్రాన్ని ఆదివారం ఎస్పీ గోపినాథ్‌జెట్టి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. టూరిజం కేంద్రంలో నల్లమల ప్రకృతి అందాల నడుమ తీర్చిదిద్దిన కాటేజీలు, ఇతర సుందరమైన దృ శ్యాలను ఆయన వీక్షించారు. అనంతరం న ల్లమల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీకి ప్రత్యేక వాహనంలో వెళ్లారు. దారిపొడవునా వన్యప్రాణులను, వివిధ రకాల వృక్ష జాతులను తిలకరించారు. అంతేకాకుండా నాగలూటి వీరభద్రాలయాన్ని సందర్శించారు. అలాగే నల్లమలలో సంచరించే పక్షిజాతుల గురించి బర్డ్‌వాచర్ రాజేష్ ఎస్పీకి వివరించారు. కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ కృష్ణయ్య, ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



జంగిల్ సఫారీలో ఎస్పీ

ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు • నందవరం • గోనెగండ్ల



సమస్యలు తెలుసుకుంటూ..

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

ఎమ్మిగనూరు రూరల్, డిసెంబరు 31: గుడికల్లు, వెంకటగిరి గ్రామాల్లో ఎమ్మెల్యే, బీవీ సుడిగాలి పర్యటన చేశారు. గ్రామాల్లోని వీధుల్లో గుండా తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

కొత్త ఏడాది సందడి..

ఎమ్మిగనూరు టౌన్, డిసెంబరు 31: పట్టణంలో 2018 సంవత్సర సందడి నెల కొంది. కొత్త ఏడాది పురస్కరించుకుని ఆది వారం పెద్ద ఎత్తున యువకులు, ప్రజలు తరలివచ్చారు. కేక్‌లు, పూల దండలు, బొకేలు, పండ్లు కొను గోలు చేశారు.

ఏనుగుబాల విద్యార్థికి గోల్డ్ మెడల్

ఎమ్మిగనూరు, డిసెంబరు 31: మండలంలోని ఏనుగుబాల గ్రామానికి చెందిన నాయకంటి రామాంజినేయులు ఎస్కే యూనివర్సిటీ ఎమ్ఎస్‌డబ్ల్యూవ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. గ్రామానికి చెందిన రామాంజినేయులు అనంతపురంలోని ఎస్కే యూనివర్సిటీలో ఎమ్ఎస్‌డబ్ల్యూవ్ చదువుతున్నారు.


గోల్డ్ మెడల్ అందుకుంటూ..

ఎమ్మిగనూరు నుంచే పోటీ

» నన్ను, నా తండ్రిని ఆదరించిన ఎమ్మిగనూరు

» ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి


టీడీపీలోకి చేరిన మైనార్టీలతో ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, డిసెంబరు 31: కన్న తల్లిలాంటి ఎమ్మిగనూరు నియోజక వర్గాన్ని వీడే ప్రసక్తే లేదని.. రాబోయే ఎన్నికల్లో ఎమ్మిగనూరు నుంచే పోటీ చేస్తానని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్వగృహంలో పట్టణానికి చెందిన కొంత మంది మైనార్టీ నాయకులు, కార్యకర్తలు గౌస్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే టీడీపీ కండువాలను కప్పి పార్టీలోకి చేర్చుకున్నార. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరు తాను ఎమ్మి గనూరు నుంచి కాక పక్కనున్న మంత్రాలయం నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అటువంటి వారికిప్పుడే చెబుతున్నానని.. నియోజకవర్గం మారే ప్రసక్తే లేదని, తన తండ్రిని, తనను ఆదరించిన ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని వీడనని అన్నారు. నాయకులు, కార్యకర్తలు దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. పార్టీ బలో పేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫారూక్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు శివశంకర్, ఎంపీపీ నరసింహరెడ్డి, సీనియర్ నాయకులు నరసింహులు, రాందాస్‌గౌడ్, కటారి రాజేంద్ర, గట్టు రఫి పాల్గొన్నారు

ఎల్లెల్సీ నీరు జీడీపీకి మళ్లింపు

గోనెగండ్ల, డిసెంబరు 31: తుంగభద్ర దిగువ కాలువ నీటిని ఆదివారం గోనెగండ్ల ఎస్కేప్ ఛానెల్ ద్వారా గాజులదిన్నె ప్రాజెకు (జీడీపీ)కు మళ్లించారు. పది రోజులుగా ఎల్లెల్సీ నీటి విడుదల నిలిచిపోయింది. ఆదివారం 187 క్యూసెక్కుల ఎల్లెల్సీ నీరు గోనెగండ్లకు చేరడంతో అధి కారులు జీడీపికి మళ్లించారు. ఈ నీటిని అవ సర సమయంలో తుంగభద్ర దిగువ కాలువ రైతులకు మళ్లించేందుకు కృషి చేస్తామన్నారు.

'పులికనుమ తూము ఏర్పాటుకు ఉద్యమిస్తాం'

కోసిగి రూరల్, డిసెంబరు 31: కోసిగి గ్రామానికి ఆనుకోని ఉన్న పులికనుమ ప్రాజెక్టు నుంచి కోసిగికి తాగు, సాగునీరు అందేలా తూము ఏర్పాటుకు ఉద్యమిస్తామని బీజేపీ మంత్రాలయం ఇన్‌చార్జి గుడిసె శివన్న అన్నారు. ఆదివారం మాట్లాడుతూ బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా ఆదేశాల మేరకు గ్రామ స్థాయి నుంచి పార్టీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో 230 బూత్‌లు ఉన్నాయన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జి మల్లారెడ్డి, జోసెఫ్, విష్ణువ ర్ధన్‌రెడ్డి, బంగారయ్య, అనుమయ్య, పాల్గొన్నారు.

శ్రీ మఠంలో భక్తుల రద్దీ

మంత్రాలయం, డిసెంబరు 31: మంత్రాలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారంతో పాటు సోమవారం నూతన సంవత్సరం కావడంతో రద్దీ నెలకొంది. రాఘవేంద్ర స్వామి దర్శనార్థం తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులు గంటల తరబడి క్యూలో నిలబడి దర్శిం చుకున్నారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు మఠం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.


క్యూలైన్‌లో నిలిచిన భక్తులు

రాఘవరాయడికి ప్రత్యేక పూజలు

రాఘవేంద్ర స్వామి మఠంలో ఆదివారం రాఘవరాయుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మూల బృందావనానికి నిర్మల్య విసర్జన, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం వంటి పూజలు చేసి స్వర్ణ కవచాలు, పట్టువస్త్రాలు, వివిధరకాల పుష్పాలతో అలంకరించారు. ప్రహ్లాద రాయలకు పాద పూజ, కనకాభిషేక వంటి విశేష పూజలను నిర్వహించారు. స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఉంచి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లాద రాయలను విశేషంగా అలంకరించి ఆయా రథాల్పై ఆశీనులను చేసి అశేష భక్తుల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఉంజల సేవ చేసి మహామంగళ హారతులు నిర్వహించారు. భక్తులను పీఠాధిపతి ఆశీర్వదించారు.

'ముస్లింలకు భద్రత లేదు'

ఎమ్మిగనూరు, డిసెంబరు 31: తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు భద్రత లేదని ఎమ్మిగనూరు వైసీపీ ఇన్‌చార్జి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాజమహేంద్ర వరంలోని నూరాని మసీదులో మౌజన్ ఫారూక్ హత్యను ఆయన తీవ్రంగా ఖండిం చారు. ఇటు వంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాశింబేగ్, బుట్టారంగయ్య, వాహబ్, రియాజ్, సయ్యద్ చాంద్, శీను, రంగయ్యలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

బండలాగుడు పోటీలు

ఎమ్మిగనూరు, డిసెంబరు 31 : నందవరం మండలంలోని కనకవీడు గ్రామంలో వెలసిన దస్తగిరయ్య స్వామి గ్యార్మి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. పోటీల ను మంత్రాలయం వైసీపీ నాయకుడు ధరణీదర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి ప్రారంభించారు. అంతకముందు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను ఉత్సాహ పరిచేందుకు ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన కనకవీడు జట్టుకు నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్గా పూజారి ఖాజమ్మ, కృష్ణారెడ్డి, దేవన్న, శివన్న, ఆటో దస్తగిరి, పెద్ద దస్తగిరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

'మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి'

» ఎస్‌ఎఫ్ఐ డిమాండ్

ఎమ్మిగనూరు (కౌతాళం), డిసెంబరు 31: కౌతాళం మండలంలో ప్రభుత్వం మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ప్రమోద్‌కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రమైన కౌతాళం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ జెండాను యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కృష్ణమూర్తి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌతాళం మండలం విద్యాపరంగా వెనుకబడి ఉందని అన్నారు. ఇంతవరకు మోడల్ స్కూల్ లేకపోవడం విచారకరమన్నారు. మండలంలో బాలికలకు ప్రత్యేక హైస్కూల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ ఎల్లవేళలా పోరాటాలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు శంకరన్న, మహేష్, లింగన్న, నాగరాజు పాల్గొన్నారు.

శాంతమ్మకు సాంత్వన

» తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ

» రూ.5 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే బీవీ

» సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ఎమ్మిగనూరు, డిసెంబరు 31: పట్టణంలోని లక్ష్మీపేటకు చెందిన శాంతమ్మది రెక్కాడితే గానీ పూట గడవని పేదరికం. ఆమెకు అప్లాస్టిక్ అనీమియా వ్యాధి సోకింది. చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్‌కి వెళితే రూ.8 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. అంత మొత్తం భరించే స్థోమత లేక తిరుగుముఖం పట్టారు. సమస్యను ఎమ్మెల్యే బీవీ దృష్టికి తీసుకెళ్లారు. సీఎం సహాయ నిధి నుంచి సాయం అందించాలని ఎమ్మెల్యే బీవీ లేఖ ద్వారా సిఫార్సు చేశారు. పరిశీలించిన సీఎం చంద్రబాబు రూ.5లక్షలు మంజూరు చేశారు. ఆదివారం సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాన్ని బాధితురాలికి ఎమ్మెల్యే బీవీ అందజేశారు. ఆమె చికిత్స కోసం హైదరాబాదుకు బయలు దేరారు.

పేద కుటుంబం..

సజ్జలగుడ్డం శాంతమ్మ, తిమ్మప్ప దంపతులకు ముగ్గురు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. శాంతమ్మ కూలి పనులు చేస్తుంది. భర్త తిమ్మప్ప ఓ టైలర్ షాపులో పని చేస్తున్నారు. ఇద్దరూ పని చేస్తేనే పూట గడిచేది. ఇంతటి దుర్భర పరిస్థితుల్లో శాంతమ్మకు రక్తహీనత సోకింది. స్థానిక వైద్యులు ఇచ్చిన మందులు వాడుతూ కాలం గడిపింది. దీంతో జబ్బు ముదిరి పరిస్థితి విషమంగా మారింది. దీంతో ఎమ్మిగనూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లారు. రక్త పరీక్షలు చేయించిన వైద్యుడు తెల్లరక్త కణాలు పూర్తిగా నశించాయని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణానికే ప్రమాదమని హెచ్చరించారు. హైదరాబాదులోని నిమ్స్‌లో మాత్రమే ఈ జబ్బుకు చికిత్స ఉందని, అక్కడికి రెఫర్ చేశారు. నిమ్స్ హెమటాలజి విభాగం వైద్యులు రూ.8 లక్షలు ఖర్చు అవుతుందని పేల్చారు. అక్కడ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ వర్తించదని అన్నారు. దీంతో వెనుదిరిగి వచ్చిన బాధితురాలు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డిని ఆశ్రయించారు. ఎమ్మెల్యే స్పందించి అండగా నిలిచారు.


ఎల్ఓసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

'ఆరోగ్యాన్ని శ్రద్ధగా కాపాడుకోవాలి'

ఆదోని టౌన్, డిసెంబరు 31: విద్యార్థులు చిన్నవయస్సులోనే తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంలో శ్రద్ధ చూపాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్‌కు చెందిన విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో విద్యార్థులు తినుబండరాలకు అలవాటు పడి ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, క్రమశిక్షణ పాటించే వారి దరికి రోగాలు చేరవన్నారు. కార్యక్రమంలో 96 మంది హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి సూచనలు ఇచ్చారు. వైద్య పరీక్షలను డాక్టర్లు ఉషారావు, గోపినాథ్ నిర్వహించగా, కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, శంకరమ్మ పాల్గొన్నారు.



సస్పెండ్ అయిన సీఐపై విచారణ

ఆదోని, డిసెంబరు 31: పట్టణంలో టూటౌన్ సీఐగా పని చేసిన శివశంకర్ ఆరోపణలతో సస్పెండ్ అయ్యాడు. ఓ మద్యం దుకాణం యజమాని పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా మామూళ్ల కోసం ఇబ్బంది పెట్టాడన్న ఆరోపణలతో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. దీంతో అడిషినల్ ఎస్పీ పి.షేక్షావలి ఆదివారం మధ్యాహ్నం ఆదోని డీఎస్పీ కార్యాలయానికి చేరుకొని మద్యం షాపు యజమానిని పిలిపించి విచారణ చేపట్టారు. విచారణలో నిజానిజాలు ఉన్నతాధికారులకు నివేదిస్తామని విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

'ఉప ముఖ్యమంత్రిపై ఆరోపణలు తగదు'

ఆలూరు రూరల్, డిసెంబరు 31: ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ రామనాథ్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కేఈ కృష్ణమూర్తిని వైసీపీ నాయకులు స్థాయిని మరిచి ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు.

ఐదో రోజుకు చేరిన దీక్షలు

ఆదోని, డిసెంబరు 31: ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు చేపట్టిన దీక్షలు ఆదివారం 5వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు జనసేన పార్టీ సేవాదళ్ సభ్యుడు రమాకాంత్, మహిళా నాయకురాలు రేఖ, సైనికులు అన్వర్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ ఆదోనిలో 21 ఏళ్లగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఉద్యమాలు చేస్తున్నా పాలకులకు, అధికారులకు కనువిప్పు కలగడం లేదన్నారు. దీక్షల్లో జనసేన పార్టీ సైనికులు పవన్, సతీష్, యోగేంద్ర, మధు, ఇక్బాల్, మంజు పాల్గొన్నారు.

ఆదోని

'బీజేపీ పటిష్ఠతకు కృషి చేయాలి'

ఆదోని టౌన్, డిసెంబరు 31: జిల్లాలో బీజేపీ పటిష్ఠతకు కృషి చేయాలని బీజేపీకి చెందిన ఎమ్మెల్సీ సోమువీర్రాజు అన్నారు. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆదోని పట్టణ బీజేపీకి చెందిన క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ కర్నూలు జిల్లా ఉపాధ్య క్షుడు రాఘవేంద్ర, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఆదోని పట్టణ కార్యదర్శి గోపి, ఓబీసీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు జిందే నాగేష్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

అధ్వానంగా ఆలూరు-ఆదోని రహదారి


పత్తి మొక్కలపై పేరుకుపోయిన దుమ్ము దూళి

ఆలూరు రూరల్, డిసెంబరు 31: ఆలూరు-ఆదోని రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై ఉన్న మట్టి పంట పొలాల్లోకి చేరడంతో పంటలకు నష్టం వాటిల్లుతోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొలం రైతులు దుమ్ము దూళి మొక్కలపై పడడంతో పంట చేతికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మనేకుర్తి, అంగస్కల్, కమ్మరచేడు, కాత్రికి, మూసానహల్లి, మరకట్టు తదితర గ్రామాలకు చెందిన రైతుల భూములు ఆదోని-ఆలూరు మార్గంలో ఉన్నాయి. పత్తి, శనగ, జొన్న తదితర పంటలు సాగు చేశారు. రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో దుమ్ముదూళి మట్టితో మొక్కలపై పేరుకుపోయింది. దీంతో పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. డబల్ రోడ్డు నిర్మాణం జరిగితే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగదని ప్రయాణికులు చెబుతున్నారు. వాహనదారులకు సైతం దుమ్ముదూళి వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

- దుమ్ముదూళితో పంటలకు నష్టం
- ఆందోళన చెందుతున్న రైతులు



పంటలకు నష్టం

రోడ్డు అధ్వానంగా ఉండడంతో దుమ్ముదూళి మట్టి పత్తి, శనగ పంటలకు నష్టం వాటిల్లింది. మొక్కలపై మట్టి పేరుకుపోవడంతో దిగుబడి తగ్గిపోయింది. రహదారి నిర్మాణం చేపడితే పంటలకు మేలు జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

- రాజశేఖర్, మనేకుర్తి

రోడ్డు నిర్మాణం చేపట్టాలి



ఆదోని-ఆలూరు రహదారి శిథిలావస్థకు చేరుకుంది. రహదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నాం. దుమ్ముదూళితో అనారోగ్యాలకు గురవుతున్నాం. రహదారిలో గుంతలు, కంకరతేలడం వల్ల వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాం. వెంటనే డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

- వెంకటేష్, మరకట్టు

జన్మభూమిని విజయవంతం చేయండి: జడ్పీటీసీ

ఆలూరు, డిసెంబరు 31: ప్రభుత్వం మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు జయప్రదం చేయాలని జడ్పీటీసీ రాంభీంనాయుడు కోరారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణ సమస్యలు పరిష్కరించేందుకు అర్హులైన వారందరికి ఇల్లు, రేషన్ కార్డులు, పింఛన్‌లు అందిస్తారన్నారు. సమావేశంలో ఏడీఏ రాజశేఖర్, ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

ఆదోని(అగ్రికల్చర్), డిసెంబరు 31: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం మున్సిపల్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఈరన్న, ఎంఈవో శివరాములు, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు నాగరాజు, లోక్యనాయక్, నాగేంద్రప్ప, రమేష్‌నాయుడు, ఉరుకుందప్ప, నర్సింహులు, ప్రసాద్, బసవరాజు, సిద్దప్ప, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

డిప్యూటీ డీఈవో కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని డిప్యూటీ డీఈవో ఈరన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగాన్ని పరిరక్షిస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో శివరాములు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రంగన్న, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, జనార్దన్‌రెడ్డి, గురునాథయ్య, ఈరన్న, నర్సింహారెడ్డి, రామసుబ్బారెడ్డి, సోమశేషాద్రిరెడ్డి, పార్థసారథి, శిరీష, రంగమ్మ, షమీమ్ పాల్గొన్నారు.

'జన్మభూమి-మా ఊరు పండుగలా జరుపుకుందాం'

ఆదోని, డిసెంబరు 31: మండలంలో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామని ఇన్‌చార్జి ఎంపీడీవో రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఎంపీడీవో సమావేశపు భవనంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ మల్లేశ్వరి, ఏఈ రామచంద్ర, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్‌లో..

పట్టణంలోని వివిధ వార్డులలో వరుసగా 10 రోజుల పాటు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రణాళికను సిద్ధం చేశామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వ ర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ 2వ తేదీన చిన్నశక్తిగుడి, హావన్నపేట, ఆర్‌ఆర్ లేబర్ కాలనీ, ఫరీద్‌సాబ్ వీధిలో ప్రారంభమవుతుం దన్నారు. ఆయా ప్రాంతాలలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొనిరావాలని తెలిపారు.

హాలహర్విలో..

జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో అక్బర్‌బాషా అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో జరగబోయే కార్యక్రమానికి గతంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే దిశగా అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ హుసేన్‌సాబ్, ఏవో షేక్షావలి, ఈవోఆర్‌డీ రవికిశోర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఎంఈవో ఈరన్న, మండల జేఈ ఆదినారాయణరెడ్డి, ఏపీవో రాజునాయక్ పాల్గొన్నారు.

ఆస్పరిలో..

మండలంలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, ఎంపీడీవో సలీంబాషా, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు జన్మభూమిపై అవగాహన నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి అధికారి పాల్గొని ప్రజలకు ప్రభుత్వ ఫలాలను వివరించారన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నోడల్ ఆఫీసర్ లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి అన్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ హాల్‌లో మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. జన్మభూమి సందర్భంగా ఆటల పోటీలు, క్రీడా పోటీ లు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. సమావేశంలో ఏఈలు బాలచంద్రచారి, మాణిక్యరావు, ఆదినారాయణ, నాగరాజు, ఆర్ఐ దీపా, ఎంఈవో మహబూబ్‌జాన్ పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి: సీపీఐ



ఆస్పరిలో జీపుజాతా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ఆస్పరి, డిసెంబరు 31: ఆలూరు నియోజకవర్గ సమస్యలపై 4వ తేదీన ఆస్పరిలో నిర్వహించే సీపీఐ పదో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా సమితి సభ్యుడు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పుటకలమర్రి, వలగొండ, ముత్తుకూరు, కైరుప్పల, బిల్లేకల్లు, ఆస్పరి గ్రామాలలో జీపుజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో సీపీఐ విశేష పాత్ర పోషించి అనేక త్యాగాలు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు అంజినయ్య, రాజశేఖర్, సంజయ్, బ్రహ్మయ్య, శివన్న పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

ఆదోని, డిసెంబరు 31: మండలంలోని హానవాలు గ్రామ సమీపంలోని పత్తిపొలంలో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లపై పెద్దతుంబలం ఎస్ఐ హుసేన్‌బాషా దాడులు నిర్వహించారు. 11 మందిని అరెస్ట్ చేసి వారి దగ్గరి నుంచి రూ.61,182 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం హానవాలు గ్రామంతో పాటు మదిరె, కుంటనహాల్ గ్రామానికి చెందిన పేకాటరాయుళ్లు హానవాలు గ్రామంలోని ఓ పత్తి పొలంలో గుట్టుచప్పుడుకాకుండా పేకాట ఆడుతున్నారు. అందించిన సమాచారం మేరకు పెద్దతుంబళం ఎస్ఐ హుసేన్‌బాషా రైతులుగా పంటపొలాల్లో తిరుగుతూ వెళ్లి వలపన్ని దాడులు చేసి 11 మందిని అరెస్ట్‌చేశారు. వారిలో గుల్ల వెంకటేష్, గోవిందు, సోమన్న, నాగరాజు, చాకలి గోపాల్, జంగం వెంకటేష్, బారికి ఈరన్న, వాల్మీకి హనుమంతు, గొల్ల భీమరెడ్డి, దౌలాసాబ్, మహేష్‌ను అరెస్ట్‌చేసి వారివద్ద నుంచి రూ.61,182 నగదును స్వాధీనం చేసుకున్నారు.

'ఇళ్ల నిర్మాణంలో నామదుర్గం ముందంజ'

చిప్పగిరి, డిసెంబరు 31: మండలంలోని రామదుర్గం గ్రామంలో హౌసింగ్ అధికారుల కృషితో ఇళ్ల నిర్మాణంలో ముందంజలో ఉందని మండల టీడీపీ సీనియర్ నాయకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు రామదుర్గం తిమ్మయ్య, సొసైటీ ఉపాధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ రామదుర్గంలో ఎన్టీఆర్ గృహాలు 100 మంజూరు కాగా అందులో 70 గృహాలు పూర్తి కావచ్చాయన్నారు. మరో 30 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు.


మాట్లాడుతున్న తిమ్మయ్య

కుట్టు మిషన్లు పంపిణీ

హాలహర్వి, డిసెంబరు 31: వెనుకబడిన దూదేకుల కులంలో అనేక మంది స్వయం ఉపాధి లేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, వారి జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని దూదేకుల సంఘం అధ్యక్షుడు సాయిబాబా అన్నారు. ఆదివారం ఆయన గూళ్యం గ్రామంలో దూదేకుల సంఘం మహిళలకు 20 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కుట్టు మిషన్ల ద్వారా మూడు నెలలు శిక్షణ తీసుకొని మరొకరికి అవకాశం కల్పిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం మండల అధ్యక్షుడు రజాక్, వలిసాబ్, ఖాజాసాబ్ పాల్గొన్నారు.

ఆదోని

'బీజేపీ పటిష్టతకు కృషి చేయాలి'

ఆదోని టౌన్, డిసెంబరు 31: జిల్లాలో బీజేపీ పటిష్ఠతకు కృషి చేయాలని బీజేపీకి చెందిన ఎమ్మెల్సీ సోమువీర్రాజు అన్నారు. రాజమండ్రి బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆదోని పట్టణ బీజేపీకి చెందిన క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ కర్నూలు జిల్లా ఉపాధ్య క్షుడు రాఘవేంద్ర, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ఆదోని పట్టణ కార్యదర్శి గోపి, ఓబీసీ మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు జిందే నాగేష్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

అధ్వానంగా ఆలూరు-ఆదోని రహదారి



పత్తి మొక్కలపై పేరుకుపోయిన దుమ్ము దూళి

ఆలూరు రూరల్, డిసెంబరు 31: ఆలూరు-ఆదోని రహదారి అధ్వానంగా మారింది. రోడ్డుపై ఉన్న మట్టి పంట పొలాల్లోకి చేరడంతో పంటలకు నష్టం వాటిల్లుతోంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొలం రైతులు దుమ్ము దూళి మొక్కలపై పడడంతో పంట చేతికి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మనేకుర్తి, అంగస్కల్, కమ్మరచేడు, కాత్రికి, మూసానహల్లి, మరకట్టు తదితర గ్రామాలకు చెందిన రైతుల భూములు ఆదోని-ఆలూరు మార్గంలో ఉన్నాయి. పత్తి, శనగ, జొన్న తదితర పంటలు సాగు చేశారు. రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో దుమ్ముదూళి మట్టితో మొక్కలపై పేరుకుపోయింది. దీంతో పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. డబల్ రోడ్డు నిర్మాణం జరిగితే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగదని ప్రయాణికులు చెబుతున్నారు. వాహనదారులకు సైతం దుమ్ముదూళి వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

- ● దుమ్ముదూళితో పంటలకు నష్టం
- ● ఆందోళన చెందుతున్న రైతులు



పంటలకు నష్టం

రోడ్డు అధ్వానంగా ఉండడంతో దుమ్ముదూళి మట్టి పత్తి, శనగ పంటలకు నష్టం వాటిల్లింది. మొక్కలపై మట్టి పేరుకుపోవడంతో దిగుబడి తగ్గిపోయింది. రహదారి నిర్మాణం చేపడితే పంటలకు మేలు జరుగుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

- రాజశేఖర్, మనేకుర్తి

రోడ్డు నిర్మాణం చేపట్టాలి



ఆదోని-ఆలూరు రహదారి శిథిలావస్థకు చేరుకుంది. రహదారిపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నాం. దుమ్ముదూళితో అనారోగ్యాలకు గురవుతున్నాం. రహదారిలో గుంతలు, కంకరతేలడం వల్ల వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాం. వెంటనే డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

- వెంకటేష్, మరకట్టు

జన్మభూమిని విజయవంతం చేయండి: జడ్పీటీసీ

ఆలూరు, డిసెంబరు 31: ప్రభుత్వం మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు జయప్రదం చేయాలని జడ్పీటీసీ రాంభీంనాయుడు కోరారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణ సమస్యలు పరిష్కరించేందుకు అర్హులైన వారందరికి ఇల్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తారన్నారు. సమావేశంలో ఏడీఏ రాజశేఖర్, ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

ఆదోని(అగ్రికల్చర్), డిసెంబరు 31: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) 2018 డైరీ, క్యాలెండర్‌ను ఆదివారం మున్సిపల్ హైస్కూల్‌లో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా ఉంటూ మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఈరన్న, ఎంఈవో శివరాములు, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు నాగరాజు, లోక్యనాయక్, నాగేంద్రప్ప, రమేష్‌నాయుడు, ఉరుకుందప్ప, నర్సింహులు, ప్రసాద్, బసవరాజు, సిద్దప్ప, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో..

డిప్యూటీ డీఈవో కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీని డిప్యూటీ డీఈవో ఈరన్న చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగాన్ని పరిరక్షిస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో శివరాములు, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రంగన్న, రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, జనార్దన్‌రెడ్డి, గురునాథయ్య, ఈరన్న, నర్సింహారెడ్డి, రామసుబ్బారెడ్డి, సోమశేషాద్రిరెడ్డి, పార్థసారథి, శిరీష, రంగమ్మ, షమీమ్ పాల్గొన్నారు.

'జన్మభూమి-మా ఊరు పండుగలా జరుపుకుందాం'

ఆదోని, డిసెంబరు 31: మండలంలో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామని ఇన్‌చార్జి ఎంపీడీవో రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఎంపీడీవో సమావేశపు భవనంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ మల్లేశ్వరి, ఏఈ రామచంద్ర, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆదోని టౌన్‌లో..

పట్టణంలోని వివిధ వార్డులలో వరుసగా 10 రోజుల పాటు జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రణాళికను సిద్ధం చేశామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వ ర్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడు తూ 2వ తేదీన చిన్నశక్తిగుడి, హావన్నపేట, ఆర్‌ఆర్ లేబర్ కాలనీ, ఫరీద్‌సాబ్ వీధిలో ప్రారంభమవుతుం దన్నారు. ఆయా ప్రాంతాలలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొనిరావాలని తెలిపారు.

హాలహర్విలో..

జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో అక్బర్‌బాషా అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో జరగబోయే కార్యక్రమానికి గతంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే దిశగా అధికారులు సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ హుసేన్‌సాబ్, ఏవో షేక్షావలి, ఈవోఆర్‌డీ రవికిశోర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌభాగ్యలక్ష్మి, ఎంఈవో ఈరన్న, మండల జేఈ ఆదినారాయణరెడ్డి, ఏపీవో రాజునాయక్ పాల్గొన్నారు.

ఆస్పరిలో..

మండలంలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ప్రత్యేకాధికారి చెంగల్‌రాయుడు, ఎంపీడీవో సలీంబాషా, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు జన్మభూమిపై అవగాహన నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి అధికారి పాల్గొని ప్రజలకు ప్రభుత్వ ఫలాలను వివరించారన్నారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నోడల్ ఆఫీసర్ లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి అన్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయ హాల్‌లో మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంగళవారం నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. జన్మభూమి సందర్భంగా ఆటల పోటీలు, క్రీడా పోటీ లు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. సమావేశంలో ఏఈలు బాలచంద్రచారి, మాణిక్యరావు, ఆదినారాయణ, నాగరాజు, ఆర్ఐ దీపా, ఎంఈవో మహబూబ్‌జాన్ పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి: సీపీఐ

ఆస్పరి, డిసెంబరు 31: ఆలూరు నియోజకవర్గ సమస్యలపై 4వ తేదీన ఆస్పరిలో నిర్వహించే సీపీఐ పదో మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా సమితి సభ్యుడు నాగేంద్రయ్య, మండల కార్యదర్శి విరుపాక్షి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పుటకలమర్రి, వలగొండ, ముత్తుకూరు, కైరుప్పల, బిల్లేకల్లు, ఆస్పరి గ్రామాలలో జీపుజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో సీపీఐ విశేష పాత్ర పోషించి అనేక త్యాగాలు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు అంజినయ్య, రాజశేఖర్, సంజయ్, బ్రహ్మయ్య, శివన్న పాల్గొన్నారు.



ఆస్పరిలో జీపుజాతా నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

పేకాట రాయుళ్లు అరెస్ట్

ఆదోని, డిసెంబరు 31: మండలంలోని హానవాలు గ్రామ సమీపంలోని పత్తిపొలంలో పేకాట ఆడుతున్న పేకాటరాయుళ్లపై పెద్దతుంబలం ఎస్ఐ హుసేన్‌బాషా దాడులు నిర్వహించారు. 11 మందిని అరెస్ట్ చేసి వారి దగ్గరి నుంచి రూ.61,182 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం హానవాలు గ్రామంతో పాటు మదిరె, కుంటనహాల్ గ్రామానికి చెందిన పేకాటరాయుళ్లు హానవాలు గ్రామంలోని ఓ పత్తి పొలంలో గుట్టుచపప్పుడుకాకుండా పేకాట ఆడుతున్నారు. అందించిన సమాచారం మేరకు పెద్దతుంబళం ఎస్ఐ హుసేన్‌బాషా రైతులుగా పంటపొలాల్లో తిరుగుతూ వెళ్లి వలపన్ని దాడులు చేసి 11 మందిని అరెస్ట్‌చేశారు. వారిలో గుల్ల వెంకటేష్, గోవిందు, సోమన్న, నాగరాజు, చాకలి గోపాల్, జంగం వెంకటేష్, బారికి ఈరన్న, వాల్మీకి హనుమంతు, గొల్ల భీమరెడ్డి, దౌలాసాబ్, మహేష్‌ను అరెస్ట్‌చేసి వారివద్ద నుంచి రూ.61,182 నగదును స్వాధీనం చేసుకున్నారు.

'ఇళ్ల నిర్మాణంలో నామదుర్గం ముందంజ'

చిప్పగిరి, డిసెంబరు 31: మండలంలోని రామదుర్గం గ్రామంలో హౌసింగ్ అధికారుల కృషితో ఇళ్ల నిర్మాణంలో ముందంజలో ఉందని మండల టీడీపీ సీనియర్ నాయకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు రామదుర్గం తిమ్మయ్య, సొసైటీ ఉపాధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ రామదుర్గంలో ఎన్టీఆర్ గృహాలు 100 మంజూరు కాగా అందులో 70 గృహాలు పూర్తి కావచ్చాయన్నారు. మరో 30 గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న తిమ్మయ్య

కుట్టు మిషన్లు పంపిణీ

హాలహర్వి, డిసెంబరు 31: వెనుకబడిన దూదేకుల కులంలో అనేక మంది స్వయం ఉపాధి లేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, వారి జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని దూదేకుల సంఘం అధ్యక్షుడు సాయిబాబా అన్నారు. ఆదివారం ఆయన గూళ్యం గ్రామంలో దూదేకుల సంఘం మహిళలకు 20 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కుట్టు మిషన్ల ద్వారా మూడు నెలలు శిక్షణ తీసుకొని మరొకరికి అవకాశం కల్పిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో దూదేకుల సంఘం మండల అధ్యక్షుడు రజాక్, వలిసాబ్, ఖాజాసాబ్ పాల్గొన్నారు.

